Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కాలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 240 విశాఖపట్నం, 09 జూలై 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సోమవారం "మత్స్యావతారం" లో జగన్నాథ స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు.
విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

పేదలకు శుభవార్త వినిపించిన చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి ఏపీలో అధికారం చేపట్టిన తర్వాత పాలన పరుగులు తీస్తోంది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వంలో నిస్తేజంగా ఉన్న పరిపాలనను పరిగెత్తించడమే తన లక్ష్యమని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. అందులో భాగంగా పేదలకు ఇవ్వాల్సిన టిడ్కో ఇళ్లపై ఆయన దృష్టిసారించారు. నిర్మాణం పూర్తిచేసుకొని లబ్ధిదారులకు అందించే దశలో కొన్ని ఉండగా.. చిన్న చిన్న పనులు చేస్తే సంపూర్ణంగా పూర్తయ్యే దశలో మరికొన్ని ఇళ్లు ఉన్నాయి.

కొత్తగా కట్టినంత ఖర్చవుతుంది

2014-19 మధ్య కాలంలో దాదాపుగా పూర్తయిన ఇళ్లను వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులకు ఇవ్వకుండా నిలిపివేసింది. తాజాగా అధికారం దక్కించుకున్న కూటమి టిడ్కో ఇళ్లపై హడ్కోతో చర్చించింది. వర్షాల వల్ల ఇళ్లు పాడైపోయాయని, వాటిని సరిచేయాలంటే కొత్తగా కట్టినంత ఖర్చవుతుందని తెలపడంతో హడ్కో రూ.2వేల కోట్ల రుణం అందించేందుకు సిద్ధపడింది. ఈ రుణం అందుబాటులోకి వచ్చిన వెంటనే ఇళ్ల నిర్మాణ పనులు జరగనున్నాయి. నాలుగైదు నెలల్లోపే వీటిని పూర్తిచేసి లబ్ధిదారులకు అందివ్వబోతున్నారు.

చెల్లించాల్సిన బిల్లుల విలువే రూ.473 కోట్లు

లబ్ధిదారులు తమ దరఖాస్తుకు సంబంధించిన

(మిగతా 2లో)

రష్యా పర్యటనలో ప్రధాని మోదీ

ఆస్ట్రియా గడ్డపై తొలిసారిగా

ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగా ముందుగా రష్యాలో పర్యటిస్తున్నారు. అక్కడ నిర్వహించే 22వ వార్షిక సమ్మిట్ లో పాల్గొన్నారు. ఈ సమ్మిట్ కు ఇతరు అగ్రదేశాలు కూడా ప్రతినిధ్యం వహిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ద్వైపాక్షిక సంబంధాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ తరువాత తొలిసారి ఆస్ట్రియా పర్యటన చేపట్టనున్నారు ప్రధాని మోదీ. ఇంధనం, దేశ భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు ఆకర్షణ, ఆరోగ్యం, విద్య, సంస్కృతి, పర్యాటకంతోపాటు ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రెండు దేశాల పరస్పర సహాయ సహకారాలపై దృష్టిపెట్టనున్నారు. గత పదేళ్లలో భారత్, రష్యా మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఇండియా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు పీఎం మోదీ.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ను తన స్నేహితుడిగా అభివర్ణించారు ప్రధాని మోదీ. ఆయనతో భేటీ నేపథ్యంలో ప్రపంచంలోని ప్రధాన సమస్యలపై చర్చించారు. అలాగే రష్యా- భారత్ లో మరింత అభివృద్ధి జరిగేలా, శక్తివంతమైన భారతీయ సమాజాన్ని నిర్మించేందుకు అవకాశం కల్పించేలా కూడా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇక ఆస్ట్రియాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్ డెర్ బెల్లెన్, ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్‌లను కలిసే అవకాశం ఉంది. ఆస్ట్రియా, భారత్ కు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామి అని తనకు పూర్తి నమ్మకం ఉందని పీఎం మోదీ ధీమా వ్యక్తం చేశారు. అనేక దేశాల భాగస్వామ్యాలను గుర్తించి తమతో ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల తర్వాత భారత ప్రధాని పర్యటించడం ఇదే

(మిగతా 2లో)

మట్టి వినాయకుడినే పూజించండి.. ఏపీ డిప్యూటీ సీఎం

అమరావతి: మరికొన్ని రోజుల్లో వినాయక చవితి పండగ రానున్న నేపథ్యంలో వేడుకల్ని పర్యావరణ హితంగా చేసుకోవాలని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి రోజున మట్టి వినాయకుడినే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు పవన్ ఆదేశించారు. పిఠాపురంలో మట్టి వినాయకుడి విగ్రహాలతోనే పూజలు జరిపేలా ఏర్పాటు చేయాలని సూచించారు.

"మన వేడుకలు, ఉత్సవాల్లో పర్యావరణహిత వస్తువులను వాడటం మేలు. వినాయక చవితి వేడుకల్లో మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. దేవాలయాల్లో ప్రసాదాన్ని బటర్ పేపర్‌తో చేసిన కవర్లలో ఇవ్వడం సరికాదు. ప్రసాదాల పంపిణీకి ప్లాస్టిక్ కవర్లను కాకుండా తాటాకు బుట్టలు, ఆకుల దొన్నెలు వాడాలి. ఈ తరహా ప్రయోగం పిఠాపురం ఆలయాల నుంచే మొదలుపెట్టాలి" అని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

గంజాయి రహిత రాష్ట్రం కావాలి

పార్వతీపురం మన్యం, సాలూరు (విశాఖ సమాచారమ్): గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భావించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గంజాయి రహిత రాష్ట్రముగా మన రాష్ట్రాన్ని చూడాలని ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశం అన్నారు. పార్వతీపురం మాన్యం జిల్లా సాలూరులో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి క్యాంపు కార్యాలయంలో పోలీసు శాఖ సీఐలు, ఎస్ఐలు, సెబ్, ప్రొహిబిషన్ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇతర రాష్ట్రాల నుండి, ఏజెన్సీ ప్రాంతాల నుంచి

(మిగతా 2లో)

రైల్వే కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో 300 కోట్లాది రూపాయలు గోల్ మాల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రైల్వే కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో 300 కోట్ల రూపాయలు పైగా షేర్ హోల్డర్ల డిపాజిట్ సొమ్ము గోల్మాల్ జరిగిందని, షేర్ హోల్డర్లకు ఇవ్వవలసిన 100 కోట్లకు పైబడి డివిడెండులు చెల్లించలేదని, ప్రస్తుతం ఉన్న బ్యాంకు డైరెక్టర్లు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని దీనిపై సిబిఐ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు ఫిర్యాదు చేసామని, కేంద్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని దోషుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.సి. సాహు డిమాండ్ చేశారు. దొండపర్తిలో రైల్వే డిఆర్ఎం ఆఫీస్ వెనుక గల యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన విమర్శిస్తూ గత 10 సంవత్సరాల నుంచి రైల్వే అర్బన్ బ్యాంకు కార్యవర్గం ఎన్నికలు నిర్వహించలేదని, ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించవలసిన ఎన్నికలను వాయిదా వేస్తూ ప్రస్తుత బ్యాంక్ కార్యవర్గం దొంగ నాటకాలు ఆడుతుందన్నారు. రైల్వే అర్బన్ బ్యాంకు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ, అవినీతి వ్యవహారాలు కొనసాగిస్తూ ప్రస్తుత బ్యాంకు డైరెక్టర్లు వందల కోట్ల రూపాయలు స్కాంకు పాల్పడ్డారని ఆరోపించారు. షేర్ హోల్డర్లు అయినా రైల్వే ఉద్యోగులు భవిష్యత్తు కుటుంబ అవసరాల కోసం రైల్వే అర్బన్ బ్యాంకులో పొదుపుగా దాచుకున్న వందల కోట్లాది రూపాయల డిపాజిట్లు మాయం చేశారని, వాటికి లెక్క పక్కా లేదని విమర్శించారు. పెద్ద ఎత్తున జరిగిన ఆర్థిక స్కాం దీనిపై విచారించి నీగ్గు తేల్చాలని సిబిఐకి, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతుందన్నారు. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్, సౌత్ ఈస్ట్ విభాగాలకు చెందిన రైల్వే ఉద్యోగులు ఈ బ్యాంకు బ్రాంచ్లో షేర్ హోల్డర్లు గా చేరి వందల కోట్ల రూపాయలు డిపాజిట్ల రూపంలో తమ కుటుంబ అవసరాల కోసం భద్రపరుచుకున్నారని ఆ సొమ్మును సరైన లెక్కలు చూపకుండా బ్యాంకు డైరెక్టర్లు వందల కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 100 కోట్ల డివిడెండు అక్రమాలు, 73 కోట్ల రూపాయల రిజర్వ్ ఫండ్ నిధులు కనబడడం లేదని ఆరోపించారు. రైల్వే జనరల్ మేనేజర్కు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఇంతవరకు అతిగతి లేదన్నారు.

అర్బన్ బ్యాంక్ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత రైల్వే ఉద్యోగులపై ఉందన్నారు. రాబోయే అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో రైల్వే శ్రామిక కాంగ్రెస్ గెలిపించాలని పిలుపునిచ్చారు. రైల్వే అర్బన్ బ్యాంకు కు సంబంధించి రికార్డులు ఇప్పటివరకు వరకు కంప్యూటర్లో శాస్త్రీయంగా నమోదు చేయకుండా పాత పద్ధతిలోనే పుస్తకాల్లో రాస్తూ అవకతవకలు చేస్తూ భారీ అవినీతికి బ్యాంకు డైరెక్టర్లు పూనుకున్నారని తెలియజేశారు. బ్యాంకు ఖాతాదారుల పాస్ బుక్కులు అప్డేట్ చేయలేదన్నారు. ఎవరి అకౌంట్లో ఎంత సొమ్ము ఉంది కూడా తెలియ లేకపోవడం వల్ల బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. రైల్వే అర్బన్ బ్యాంకులో జరుగుతున్న అవినీతి అక్రమాల విషయంపై ప్రధానమంత్రి మోడీకి కూడా ఫిర్యాదు చేశామన్నారు. అవినీతికి పాల్పడిన డైరెక్టర్ పసాని బ్యాంకు డైరెక్టర్ పదవికి, బ్యాంకు షేర్ హోల్డర్ సభ్యత్వానికి రాజినామా చేశారని తెలిపారు. అయితే ఆయన్ను వదిలి పెట్టేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే జోన్లు విభజన చేసినట్టే అర్బన్ బ్యాంక్ కూడా విడగొట్టాలని ఆయన కోరారు.

శ్రామిక కాంగ్రెస్ జోనల్ ప్రెసిడెంట్ జే.సంపత్ కుమార్ మాట్లాడుతూ, రైల్వే అర్బన్ బ్యాంక్ ఎన్నికల కోసం మొత్తం 84 నియోజకవర్గాల్లో డైరెక్టర్స్ ఎన్నికలు జరుగుతాయని, ఈ ఎన్నికల్లో బ్యాంకు అవినీతిపరులను ఓడించడానికి రైల్వే లోని ఉద్యోగ కార్మిక సంఘాలు అన్ని ఐక్య మత్యంతో ముందుకొస్తున్నాయని తెలిపారు. ఉద్యోగులకు రాయితీలు ఇవ్వకుండా నిధులు పక్క దారి జరిగిన వ్యవహారంపై పోరాటం చేస్తున్నామన్నారు. జనరల్ బాడి సమావేశం పెట్టాలన్నారు. రైల్వే బ్యాంకులో ఉద్యోగుల నియామకాల్లో కూడా అక్రమాలు జరిగాయన్నారు. లక్షల రూపాయలకు పోస్టులు అమ్ముకున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో శ్రామిక కాంగ్రెస్ గెలిస్తే రైల్వే అర్బన్ బ్యాంక్ను విజయవంతంగా నడుపుతామన్నారు. అకౌంట్స్ జవాబుదారీ తనం లేదన్నారు. 21 మంది డైరెక్టర్స్ లో 19 మంది రిటైర్ అయిన వారు

(మిగతా 2లో)

నీట్-యూజీ పేపర్ లీకైన మాట వాస్తవమే: సుప్రీంకోర్టు

దిల్లీ: దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది.

నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. "నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదేశించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉంది" అని ధర్మాసనం తెలిపింది.

ఈ సందర్భంగా కేంద్రానికి న్యాయస్థానం కీలక ప్రశ్నలు సంధించింది. "పేపర్ లీక్‌తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారు.. కానీ, అది 23లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం. అందువల్ల, లీక్ ఎలా జరిగింది అనేది తెలుసుకోవాలి. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా? ఎలా చేరిందో తెలుసుకున్నారా?లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు? ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచారు?వీటికి సమాధానాలు కావాలి. వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తు జరగాలి" అని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించిన తర్వాత దీనిపై తీర్పు చెబుతామని వెల్లడించింది.

నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదిక సమర్పించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందన్న విషయాన్ని వెల్లడించాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి సూచించింది.

ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు

(మిగతా 2లో)

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు సమష్టి కృషి చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కుష్ఠు వ్యాధి నిర్మూలనకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖకు, కుష్ఠు నివారణ అధికారులకు ఇతర శాఖల అధికారులు సహకరించాలని సూచించారు. జూలై 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు జిల్లాలో చేపట్టనున్న వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా కలెక్టర్ ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, డీఎం అండ్ వాచ్వో పి. జగదీశ్వరరావు, జిల్లా కుష్ఠు నివారణ అధికారి పూర్ణేంద్ర, ఇతర జిల్లా స్థాయి అధికారులు భాగస్వామ్యమయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి నిర్మూలనకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని, ప్రజలందరిలో వ్యాధి లక్షణాలపై విరివిగా అవగాహన కల్పించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాలలు, ఇతర ఇనిస్టిట్యూట్లలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, తదుపరి చర్యలకు ఉపక్రమించాలని చెప్పారు. జూలై 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు నిర్వహించే వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని, వైద్యారోగ్య శాఖ, కుష్ఠు నివారణ విభాగానికి సహకారం అందించాలని ఇతర విభాగాల అధికారులను ఆదేశించారు. వ్యాధిగ్రస్తుల పట్ల ఎవరూ వివక్ష చూపరాదని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో జిల్లాలో చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని వైద్యారోగ్య శాఖ అందించిన నివేదికను చూసి అభిప్రాయపడ్డారు. ఇప్పుడు కూడా అదేమాదరిలో సమష్టి కృషి చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించే ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.



(మొదటి పేజీ తరువాయిలు)

పేదలకు శుభవార్త వినిపించిన చంద్రబాబు

ఎక్సాలజ్ మెంట్ ను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏమైనా మార్గదర్శకాలు రూపొందిస్తుందా? అనే విషయాన్ని తెలుసుకొని వీరంతా తమ తమ పరిధిల్లోని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలని చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.17 లక్షల ఇళ్లను నిర్మించాల్సి ఉంది. దీనికి రూ.5వేల కోట్లు అవసరం. ప్రస్తుత ప్రభుత్వం దగ్గర రూ.1300 కోట్లు ఉన్నాయి. లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించాల్సిన సొమ్ము రూ.1500 కలుపుకుంటే రూ.2800 కోట్లు అవుతుంది. కొన్నిచోట్ల అసంపూర్తిగా మిగిలిపోయిన నిర్మాణాలను ఈ నిధులు రాగానే ప్రారంభించబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో ఇళ్ల కట్టిన కాంట్రాక్టర్లకు ఇప్పటివరకు చెల్లించాల్సిన బిల్లుల విలువ రూ.473 కోట్లుగా ఉంది.

గంజాయి రహిత రాష్ట్రం కావాలి

అక్రమంగా తరలివస్తున్న గంజాయిని అరికట్టేటట్లు తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. చెక్ పోస్ట్ లు వద్ద పటిష్టమైన తనిఖీలు చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లా ఆదర్శంగా నిలుచుటకు శ్రద్ధతో విధులు నిర్వహించాలని ఆమె అన్నారు. పిల్లలలో మార్పులను ఎప్పటికప్పుడు గమనించాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూడాలని తల్లితండ్రులకు, అధ్యాపకులకు మంత్రి సూచించారు. జిల్లాలో అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరు రూరల్, టౌన్ సిఐలు, సెబ్, ప్రొహిబిషన్ అధికారులు పాల్గొన్నారు.

రష్యా పర్యటనలో ప్రధాని మోదీ

తొలిసారి ఆని చెప్పుకొచ్చారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా అనేక కొత్త ఆవిష్కరణలు, సాంకేతికత రంగాలలో అభివృద్ధి చెందేందుకు కలసి లాభదాయకమైన పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి భేటీ కానున్నట్లు తెలుస్తోంది. భారతీయుల వృత్తినైపుణ్యానికి తగిన ప్రధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు ప్రధాని మోదీ.

రైల్వే కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో 300 కోట్లాది రూపాయలు గోల్ మాల్

వున్నారని, వారు కూడా బ్యాంకు డైరెక్టర్లుగా అక్రమంగా కొనసాగుతున్నారని ఆరోపించారు.

ఈ నెల 24,25 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని, రైల్వే ఉద్యోగులు 1.73 లక్షల మంది ఓటర్లు వున్నారని తెలిపారు.బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎం.డి జియా మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో క్రామిక కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.మీడియా సమావేశంలో యూనియన్ నాయకులు తమ్మినేని నరసింగరావు, మౌళి, వెంకట రావు, కోటేశ్వర రావు, ఎంపీ. పాప రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నీట్-యూజి పేపర్ లీకైన మాట వాస్తవమే: సుప్రీంకోర్టు

వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిసిన 1563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించి నవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్టీఏ విడుదల చేసింది. తాజా పరిణామాలతో అటు కౌన్సెలింగ్‌ను కూడా వాయిదా వేసింది.

వేదపురుషావతారం లో జగన్నాథుడు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి పెద్దబజారు వద్ద గల ఇంద్రద్యుమ్న మందిరం కొలువైఉన్న జగన్నాథ స్వామి వేదపురుషావతారం లో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ట్రస్టీ రాంపిచర్ల సింగరాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుభద్రా జగన్నాథ స్వామికల్యాణ రథోత్సవాల్లో భాగం గా తొలిరోజు అర్చకులు రాంపిచర్ల కృష్ణమాచార్యులు స్వామి వారిని వేదపురుషావతారం లో సర్వాంగ సుందరం గా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం స్వామి వారి వేదపురుషావతారం పైఆలయ ట్రస్టీరాంపిచర్ల సింగరాచార్యులు ఆధ్యాత్మిక ప్రసంగం చేసారు.

కోలాహలం గా తొలి రథయాత్ర: స్వామి వారి కల్యాణ రథోత్సవం లో భాగం గా ఆదివారం సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామిని రథం పై ఆశీనులను చేసిన అర్చకులు రాంపిచర్ల కృష్ణమాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయ ట్రస్టీ రాంపిచర్ల సింగరాచార్యులు తొలి రథ యాత్రను ప్రారంభించారు. భక్తులు జగన్నాథుల వారికి జై జై అంటూ నినాదాలు చేస్తూ, వారి కోలాహలం నడుమ రథయాత్ర గంట స్థంభం, ఇతర మార్గాలగుండా కొనసాగి స్వామి వారి ఆస్థానం అయిన ఇంద్రద్యుమ్న మందిరం కు చేరుకొంది. అనంతరం స్వామి వారి కళ్యాణం కమనీయం గా జరిగింది.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 9 అర్జీలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక జోనల్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజలనుండి 9 అర్జీలు దాఖలు అయ్యాయి. జోనల్ కమిషనర్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలనుండి పట్టణ ప్రణాళిక విభాగం కు 1,ఇంజనీరింగ్ విభాగం కు 7,రెవెన్యూ విభాగం కు 1 అర్జీ వచ్చాయని వాటిని సంబంధిత విభాగ అధికారులకు పంపి సమస్యను పరిష్కరించనున్నామని ఆమె పుష్టం చేసారు.

సరైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆయా విభాగాల జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడాలని, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సంబంధిత విభాగాల పరిధిలో నమోదైన ఫిర్యాదులను పూర్తిగా పరిశీలించి అందులో ఐదు విభిన్నమైన అంశాలపై ఐదుగురి అర్జీదారులకు ఫోన్ చేసి మాట్లాడాలని, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు. ఒక జిల్లాస్థాయి అధికారి అర్జీదారుతో మాట్లాడితే వారిలో తెలియని ధైర్యం కలుగుతుందని, మనపై నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. నిర్ణిత కాలంలో అర్జీదారు సమస్యకు న్యాయమైన పరిష్కారం చూపి వారిలో ఆత్మవిశ్వాసం నింపాల్సిన నైతిక బాధ్యత కూడా మనందరిపైనా ఉందని వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పేర్కొన్నారు.

కలెక్టరేట్ మీటింగ్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యను బట్టి ఆయా శాఖలకు సిఫార్సు చేశారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులను పిలిచి అర్జీని అందజేసి పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో అధికారులను ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.

కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఏడీసీ వర్మ, ఏసీపీ టిఎస్ఆర్కే ప్రసాద్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు. అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికకు 268 వినతులు

సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 268 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 88 ఉండగా, జీవీఎంసీకి చెందినవి 91 ఉన్నాయి. అలాగే పోలీసు శాఖకు సంబంధించి 20 వినతులు రాగా, ఇతర విభాగాలకు సంబంధించి 69 వచ్చాయి.

పాటియాలాలె నేటి నుంచి జరగనున్న ఖేలో ఇండియా మహిళల వుషు లీగ్ పూర్తి అయిన సన్నాహాలు

విజయవాడ, (పీఐబీ): త్వరలో జరుగనున్న ఖేలో ఇండియా మహిళల వుషు లీగ్ ఉత్తర ప్రాంత ఆటల పోటీలా చాలా మంది దృష్టిని తన వైపునకు తిప్పుకొనుంది. ఎందుకంటే, ప్రముఖ అంతర్జాతీయ క్రీడాకారిణులు ఆయీరా చిస్తీ, కోమల్ నాగర్ లు వాని అద్భుతమైన ప్రదర్శన కు సన్నద్ధం అయ్యారు. ఈ పోటీలు పాటియాలా లోని నేతాజీ సుభాష్ జాతీయ క్రీడల సంస్థ (ఎన్ఐఎస్ఎస్ఐఎస్) లో జులై 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ ఆటల పోటీలలో సబ్-జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీల లో 350 మంది క్రీడాకారిణులు వారి ప్రతిభ పాటవాలను కనబరచనున్నారు. ఎస్ఎఐ పాటియాలా ఆధ్వర్యం లో జరిగే ఈ పోటీ లో సండా (పోరాటం), తావోలూ (రూపాలు) .. ఈ రెండిటిని చేర్చుతున్నారు. ఈ పోటీలలో హరియాణా, పంజాబ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, చండీగఢ్, ఉత్తరాఖండ్, జమ్ము %ఉ% కశ్మీర్, లదఖ్ లకు చెందిన క్రీడాకారిణులు పాల్గొంటారు.

భారత వుషు సమాఖ్య నిర్వహణలో జరిగే ఈ పోటీకి యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన క్రీడల విభాగం 7.2 లక్షల బహుమతిని సమకూర్చుతున్నది. సబ్-జూనియర్, జూనియర్, సీనియర్ పోటీలలో అగ్రగాములుగా నిలిచే ఎనిమిది మంది వుషు క్రీడాకారిణులకు నగదు ప్రోత్సాహకాలను అందుకోనున్నారు.

దక్షిణ ప్రాంత పోటీలు కర్నాటక లో గత నెలలో జరిగిన తరువాత, తరువాతి విడత లో ఈ ఉత్తర ప్రాంత పోటీలను నిర్వహించనున్నారు. నాలుగు ప్రాంతల ఆటల పోటీల నిర్వహణ అనంతరం జాతీయ స్థాయిలో ర్యాంకులను ఇచ్చేందుకు ఉద్దేశించిన చాంపియన్ షిప్ పోటీలను నిర్వహిస్తారు.

అంతర్జాతీయ పతక విజేతలైన, పాటియాలా లోని ఎన్ఎస్ఎన్ఐఎస్ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ఆయీరా (ఈమె వయస్సు 18 ఏళ్ళు), కోమల్ (ఈమె వయస్సు 19 ఏళ్ళు) ల మాదిరిగా పెద్ద పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్న అనేక మంది క్రీడాకారిణులకు మహిళల వుషు లీగ్ అవకాశాన్ని అందించనుంది.

"గత రెండు చాంపియన్ షిప్ లలో బంగారు పతకాన్ని గెలుచుకోవడంతో నా సొంత మైదానం అయినటువంటి పాటియాలా ఎన్ఎస్ఎన్ఐఎస్ లో నేను నా మూడో ఖేలో ఇండియా మహిళల వుషు లీగ్ లో ఆడబోతూ ఉండడం నాకు చాలా ఉత్సాహాన్ని కలిగిస్తోంది" అని ఆయీరా అన్నారు. ఆమె తొలిసారి 2022లో ఈ పోటీలలో పాల్గొన్నారు.

"ఆటల లో తమ భవిష్యత్తు ను తీర్చిదిద్దుకోవాలని అభిలషిస్తున్న చాలా మంది బాలికలకు ఖేలో ఇండియా మహిళల లీగ్ చాలా ముఖ్యమైందిలే మరి ఈ పోటీలను నిర్వహిస్తున్నందుకు గాను ప్రభుత్వానికి నేను ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. నా విషయానికి వస్తే, నేను ఆసియా క్రీడలలో 52 కిలో గ్రాముల కేటగిరీలో పసిడి పతకాన్ని చేజిక్కించుకోవాలని కోరుకుంటున్నానుబీ ఈ విభాగంలో భారతదేశానికి ఈ ఘనతను తెచ్చిపెట్టే తొలి మహిళను నేనే అవ్వాలి అనేది నా ఆకాంక్ష. అంతకంటే ముందు, ఈ ఏడాది సెప్టెంబరు లో చైనా లో జరుగనున్న సీనియర్ ఆసియా చాంపియన్ షిప్ పోటీలలో స్వర్ణ పతకాన్ని సాధించాలి అని కూడా నేను లక్ష్యంగా పెట్టుకొన్నాను" అని ఆయీరా అన్నారు.

అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షునిగా అధిమోహన్ రెడ్డి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర శాఖ అధ్యక్షునిగా డాక్టర్ పైల అధిమోహన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ధర్మ ప్రచారసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాను తాతినాయుడు(లక్ష్మీపురం అయ్యప్ప సేవా పీఠం ధర్మకర్త) సోమవారం స్థానికం గా ఎడుదల చేసిన ప్రకటన లో పేర్కొంటూ గుంటూరు జిల్లా చీరాల లోసోమవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో 2024- 26(రెండు సంవత్సరాల కాలం) కు గాను నూతన కమిటీఏకగ్రీవం గా ఎన్నికయ్యిందని ఆయన పేర్కొన్నారు.ధర్మ ప్రచారసభ జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ ఆధ్వర్యంలో ఎన్నికయిన నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షునిగా విశాఖ జిల్లా కు చెందిన గురుస్వామి అధిమోహన్ రెడ్డి,రాష్ట్ర శాఖ సంయుక్త కార్యదర్శి గా షీలానగర్(విశాఖ) అయ్యప్ప స్వామి దేవాలయం సభ్యులు గురుస్వామి నాగార్జున,రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యునిగా భీమిలి మండలం లక్ష్మీపురం అయ్యప్ప సేవా పీఠం ధర్మ కర్త గాడు తాతినాయుడు, మరో 25 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. విశిష్ట అతిధిగా హాజరైన బ్రహ్మ శ్రీ ఎంఎన్ రెజ్ కుమార్ నంబూద్రి ఎన్నికయిన నూతన కమిటి సభ్యులను సత్కరించి అభినందించారు.కార్యక్రమం లో పలువురు గురుస్వాములు, అయ్యప్ప సేవా పీఠాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురైన పెద్ద చెరువు భూమి పై సర్వే చేయించాలి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జోన్ చిట్టివలస వద్ద ఆక్రమణలకు గురై కుదించుకు పోయిన పెద్ద చెరువు భూమి పై అధికారులు సర్వే చేపట్టాలని తెలుగుదేశం పార్టీ కోరింది. స్థానిక జోనల్ కార్యాలయం లో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ శాఖ కార్యదర్శి పిట్ట నూరేష్ జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చిట్టివలస గ్రామ సర్వే నంబర్ 24 లో ఎ" 36.40 సెంట్ల విస్తీర్ణం గల చెరువు భూమి నేడు ఆక్రమణలకు గురై కుదించుకుపోయిందని ఆయన అన్నారు. పైగా ఇతర ప్రాంతాలనుండి చెరువులోకి వచ్చే నీటిమార్గాలు కూడా మునిసిపేయబడ్డాయని ఆయన అన్నారు. గతం లో చెరువు సుందరీకరణ పనులకు జీవీఎంసీ చర్యలు చేపట్టిన దరిమిలా మరలా పనులు చేపట్టకముందే చెరువు భూమిని తిరిగి సర్వే చేయించి, ఆక్రమణలను నిలువరించడం, అలాగే మూసివేసిన నీటి మార్గాలను తెరిపించాలని ఆయన జోనల్ కమిషనర్ ను కోరారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు చోడిపల్లి సాయి శంకర్, జోగా నన్యాసిరావు, ఊళ్ల దుర్గారావు, పిట్ట రామారావు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం
మంగళవారం 09-07-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మఋతువు
ఆషాఢ మాసం
తిథి : శు. చవితి పూర్తి
నక్షత్రం : ఆశ్లేష ఉ. 07.55
వర్జ్యం : రా. 08.56 ల 10.40

ఘనంగా ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని గాంధీ జి విగ్రహం వద్ద ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ , బిజెపి నేత రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు తో పాటు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నాగరాజు , జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఎస్సీ వర్గీకరణ సంక్షేమం కోసం కోసం గత 30 సంవత్సరాలుగా కృషి చేస్తున్న కృషి చేస్తున్న మంద కృష్ణ మాదిగ తో తమకున్న అనిరాభావ సంబంధాన్ని గౌరవాన్ని తెలియజేశారు.

రాజకీయ లబ్ధి కోసం కాకుండా లక్ష్య సాధన కోసం చేసిన కృషిని కీర్తించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను చేధిస్తారని వివరిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం నాయకులు అలజంగి ప్రసాద్, కోట పైడితెట్టి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండరాదు : జిల్లా కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. 303 అర్జీలు నమోదు కాగా, వినతి పత్రాల ద్వారా అర్జీదారులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని, అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల వేదిక కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు. అధికారులు నిర్లిప్తత ప్రదర్శిస్తే కుదరదన్నారు. చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్ఓ కె.శ్రీనివాస్, కె ఆర్ ఆర్ సి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ వి ఎస్ సుబ్బలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ రమామణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కనక దుర్గ అమ్మవారు ఆలయ నిర్వాహకులు, భవ్య శ్రీ తెవలపర్తి కాంత్రేగుల నాయుడు ఆధ్వర్యంలో శతకంపట్టు లో జీవీఎంసీ స్కూల్ లో విద్యార్థులకు పుస్తకాలు, పంపిణీ కార్యక్రమం జరిగింది.. ప్రతి సంవత్సరం నాయుడు విద్యార్థులు కు పుస్తకాలు అందజేస్తున్నారు..శ్రీ గౌరీ పరమేశ్వరుల కమిటీ, శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయ కమిటీ, శ్రీ మరిడిమాంబ ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

బాల్య వివాహాలు నిర్మూలనలో "స్వయం సహాయక సంఘాలు సభ్యులు కీలకం"

పార్వతిపురం, (విశాఖ సమాచారమ్): బాల్యవివాహాల నిర్మూలించడంలో స్వయం సహాయ సంఘాలు పాత్ర కీలకమని జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్ల సత్యనారాయణ అన్నారు. జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధకం చట్టం 2006 ప్రకారం అమ్మాయి వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయి వయస్సు 21 సంవత్సరాలు విధిగా ఉండాలన్నారు. నిర్దేశిత వయస్సు లోపు పెళ్లి చేస్తే చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్యవివాహాలను ఎవరు ప్రోత్సహించిన లేదా పెళ్లి చేసినా లక్ష రూపాయలు జరిమానా, మూడు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు వలన మహిళ ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందని, ఆర్థిక, సామాజిక అనర్థాలుతో పాటు అనారోగ్యాంగా పిల్లలు కలగడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా మహిళా సంరక్షణ కార్యదర్శి (మహిళా పోలీస్)కి లేదా పిల్లల సహాయ వాణి టోల్ ఫ్రీ నెంబర్ 1098 తెలియజేయాలని కోరారు. స్వయం సహాయక సంఘ సభ్యులు పిల్లలకు బాల్యవివాహాలు జరక్కుండా ఉండాలని - ఇది మన అందరం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. లీగల్ కం ప్రొఫెషనల్ ఆఫీసర్ పారిశ్ర శ్రీధర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు ఉంటే కారా పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ పెట్టుకుని దత్తత పొందే అవకాశం ఉందన్నారు. ఎవరైనా పిల్లలు లేని దంపతులు కారా ద్వారా కాకుండా హాస్పటల్లో గాని, తెలిసినవారి దగ్గర నుంచి గాని పిల్లలను తీసుకున్నట్లయితే అనధికార దత్తతగా పరిగణించి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఐసిస్టెంట్ ప్రొగ్రాం మేనేజర్ పువ్వల సురేష్, పార్వతీపురం మండల సమైక్య అధ్యక్షురాలు జగదీశ్వర్, బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ జి తవిటి నాయుడు, మండల స్వయం సహాయక సంఘ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 35 వార్డ్ జనసేన సీనియర్ నాయకులు శ్రీ బొగ్గు శ్యామ్ దంపతులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, దక్షిణ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారి ఘన విజయం తో శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి, ఎర్రిమాంబ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వంశీ దుర్గాలమ్మ వారిని దర్శించుకొని, అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శ్యామ్ దంపతులు వంశీ గారికి గజమలతో సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి , బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు...

దక్షిణ నియోజకవర్గం లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఘన విజయం సాధించిన సందర్భంగా 29 వార్డ్ లో శ్రీ కృష్ణ చైతన్య మఠం వద్ద జనసేన నాయకులు శ్రీ మాన్యాల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా విజయోత్సవ సభ నిర్వహించారు. వంశీ గారికి పూర్ణ కుంభం తో స్వాగతం పలికి , మేళతాళాలు వాయిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి, భారీ గజమల వేసి సన్మానించారు. కార్యక్రమంలో వంశీ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని, నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన శ్రీను గారిని అభినందించారు. చివరిగా ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పలువురు కూటమి నేతలను సన్మానించారు. కార్యక్రమంలో కూటమి పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రముఖ హోటల్ రాళ్లి లో జరిగిన రోటరీ క్లబ్ విశాఖ స్మార్ట్ సిటీ సూతన కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షులు గా ఎన్నికైన శ్రీ మోహనిన్, కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఎన్నికల ముందు అనేక మంది తన విజయం కోసం కృషి చేశారని , వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని సందర్భంగా హామీ ఇచ్చారు కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి వసంత లక్ష్మి , కార్యవర్గ సభ్యులు, పాత కార్యవర్గం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లా పోలీస్

మైనర్ బాలికను అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, కొప్పుగుండు పాలెం గ్రామంలో హత్య చేసి తప్పించుకుని తిరుగుతున్న నిందితుడు యొక్క ఫోటో వివరాలు పైన ఇవ్వడం జరిగింది. స్థానిక పోలీసులకు గాని డయల్ 100/112 తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్న అనకాపల్లి జిల్లా పోలీసులు

పెన్షన్ దారుల సమస్యలు పరిష్కారానికి కృషి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఈ మేరకు సోమవారం పార్వతీపురం ప్రభుత్వ పెన్షన్ దారులు సంఘ ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్ సమీపంలో ఉన్న సంఘ భవనంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెన్షనర్లు ఎవరైతే ఉన్నారో వారికి ఒక ప్యారదైజ్ చేసే బాధ్యత వారిది, పార్వతీపురంలో పెన్షన్ దారులు ప్రశాంతమైన వాతావరణం కొరుకుంటారని అదిమిస్ అయ్యారని అన్నారు.పెన్షనర్లు జీవితకాలం దుబ్బు ఎక్కడో పెట్టడం జరిగిందని, దానికి వేరే వాళ్ళు ఇబ్బంది పెట్టడం జరిగిందని, గత ఐదు సంవత్సరాలుగా పెన్షన్ దారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. పెన్షన్ దారులకు పర్సనల్ సమస్యలు, ఇంకా ఎవరైనా మీకు ఇబ్బంది పెట్టినా,ఎటువంటి సమస్యలు వచ్చినా నేనున్నానని నేరుగా నన్ను వచ్చి కలవవచ్చని నా ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని, మీరందరూ నా తండ్రి సమానులని ఆయన అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

36 ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 36 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ .మురళీకృష్ణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్రబాబు, ఎస్పై దివ్య పాల్గొన్నారు.

చంద్రబాబుపై విమర్శలు గుప్పించిన సజ్జల

ఏపీలో ఎన్డియే ప్రభుత్వంపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చి నెల రోజులు కూడా గడవక ముందే... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం సాధ్యం కాదని సన్నాయినొక్కులు నొక్కుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భోరంగా ఉందని అంటున్నారని... అప్పు తెలిసి, ఆవరణ సాధ్యం కాని హామీలను ఎందుకిచ్చారో వాళ్లే చెప్పాలని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ఎలా మోసం చేశారో... అలాంటి మోసానికే మళ్లీ ప్రకారం చుట్టూరని చెప్పారు. రాష్ట్ర ఖజానా ఇంత దారుణంగా ఉందని అనుకోలేదని చంద్రబాబు అంటున్నారని 6 నెలల క్రితమే ఈ విషయం ఆయనకు తెలుసని... అయినప్పటికీ అధికారంలోకి రావడానికి అబద్ధపు హామీలు ఇచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అరాచకాలు పెచ్చరుమన్నారని, వైసీపీకి ఓటు వేశారంటూ ప్రజలను హింసిస్తున్నారని, వ్యవస్థలను నాశన చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు కక్ష సాధింపులకు పాల్పడలేదని... ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించారని అన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి 75 వ జయంతి వేడుకలు భీమిలి ప్రాంతం లో సోమవారం ఘనం గా జరిగాయి. జీవీఎంసీ 2 వ డివిజన్ పరిధి లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జిరు వెంకట రెడ్డి రాజశేఖర రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కేక్ ను కత్తిరించి కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ రెండవ డివిజన్ ఇంచార్జి ఎస్ కరుణాకర రెడ్డి, యువజన నాయకులు ఏ చిన్న బాబు, ఎస్ వంశీ రెడ్డి, ఎస్ బాబాయి రెడ్డి మహిళా అధ్యక్షురాలు చిల్ల ప్రమీల తదితరులు పాల్గొన్నారు. 3 వ డివిజన్ లో జరిగిన కార్యక్రమం లో పార్టీ అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు వై ఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తగరపువలస లో జరిగిన కార్యక్రమం లో పార్టీ నాయకులు వై ఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కనీస వేతనాల అమలుకై జులై 10న డిమాండ్స్ డే జయప్రదం చేయండి... సిఐటీయు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఈనెల 10వ తేదీన కార్మికులు కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పార్ట్ టైం స్కీమ్ వర్కర్ల డైలీవేస్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని స్కీం వర్కర్ లందరికీ ప్రభుత్వం హామీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సిఐటియు దేశవ్యాప్త పిలుపుమేరకు డిమాండ్స్ డే నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జన్ని భగత్ రాం తెలిపారు ఆదివారం అరకు వేలి గిరిజన సంఘం కార్యాలయంలో సిఐటియు మండల కార్యవర్గ సమావేశం సాగర ప్రభుదాస్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో భగత్ రాం మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం కక్ష పూరకంగా చర్యలు కాకుండా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని తెలిపారు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో స్కీం వర్కర్ల మీద తొలగింపులకు పాల్పడుతున్నట్లు తెలిసిందని అన్నారు. కేంద్రంలో బిజెపి నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు పదో తేదీన జరిగే డిమాండ్స్ డే జయప్రదం చేయాలని కార్మికులను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు ఏ వెంకటలక్ష్మి, జిసిసి సోప్ యూనిట్ నాయకులు సింహాద్రి, మండల కేఫాకారి, కొర్ర మగ్గన్న, తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్ పై అవగాహన కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చమ్మ చింత గ్రామంలో హెల్పింగ్ హార్ట్ ట్యూషన్ వారు విద్యార్థులకు పోస్ట్ ఆఫీస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ సాంబ శివ రావు, త్రైయోభిలాషి నానాజీ, హెల్పింగ్ హార్ట్ ట్యూషన్ టీచర్స్ అనూష, శ్రీదేవి తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి సహకరించిన మన చమ్మచింత బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ని అభినందించడం జరిగింది.అలాగే పోస్టల్ డిపార్ట్మెంట్ నుంచి పలు అధికారులు కూడా ఈ కార్యక్రమానికి వచ్చి పిల్లలకు పోస్ట్ ఆఫీసు పథకాలు వివరించారు.

రోడ్ ప్రమాదాల పై న్యాయవిజ్ఞాన సదస్సు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక బీచ్ రోడ్ వద్ద రోడ్ ప్రమాదాల నివారణపై సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ మేజిస్ట్రేట్ డి సౌజన్య మాట్లాడుతూ రోడ్ పైద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు శిరస్త్రాణాలు లేకపోతే తలకు గాయాలు అవ్వడం వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని ఆమె అన్నారు. దీనివల్ల పోలీసులు కేసులు పెడితే జరిమానాలు కట్టి కేసులో ఇరుక్కొనే ప్రమాదం ఉన్నదని కావున ద్విచక్ర వాహన చోదకులు తప్పని సరిగా శిరస్త్రాణాలను ధరించి ప్రమాదాలు, ప్రాణాపాయ స్థితులనుండి పరిరక్షించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమం లో భీమిలి పోలీస్ లో కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ఈ వేదిక

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రతీ సమస్యను సత్వరం పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రజలు చాలా దూరం నుండి తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి,ప్రతీ దరఖాస్తుదారుని సమస్యకు పరిష్కారం చూపించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, అర్డీవో హేమలత లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 170 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

పార్వతీపురం మండలం 20, 21వ వార్డ్ జనశక్తి కాలనీ లో నివాసము ఉంటున్న యోగిరెడ్డి. శాంతం నాయుడు వారి యొక్క గృహము పైన ఎవరి అనుమతి లేకుండా ఎయిర్టెల్ టవర్ నిర్మించి ఉన్నారని, ఆ టవర్ వల్ల రేడియేషన్ ప్రసరించి చుట్టుపక్కల ఉన్న వారందరికీ మానసిక, శారీరిక ఆరోగ్య సమస్యలు కలుగుతున్నాయని, క్యాన్సర్ వంటి ప్రాణాంతకరమైన జబ్బులు వస్తున్నాయని, కావున సెల్ టవర్ యొక్క నిర్మాణాన్ని తొలగించాలని ఎం. రాజేష్, ఇతరులు దరఖాస్తు అందజేశారు.

జియ్యమ్మవలస మండలం నిదగిళ్ల గ్రామానికి చెందిన ఎ. గంగారావు మా గ్రామ పాఠశాలలో మంచి సౌకర్యాలు ఉన్నప్పటికీ పాఠశాలలో చదువుతున్న 3,4,5వ తరగతి



పిల్లలను దగ్గరలో గల ఆశ్రమ పాఠశాలకు తరలించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, మా పిల్లలు చాలా చిన్నవారని, వారి దైనందిన కార్యక్రమాలు వారి సొంతంగా చేసుకోలేరని, మా గ్రామ పాఠశాలలోనే మేము చదివించుకుంటామని వినతి పత్రం సమర్పించారు.

కురుపాం మండలం బియ్యాల వలస గ్రామ పరిధిలో 60 ఎకరాల కొండపోరు భూమిని ఐదు గ్రామాల ప్రజలు 30 మంది గిరిజనులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, పాస్టెస్ అధికారులు ఈ భూమి ప్రభుత్వం వారిదని మాకు చెప్పి ఉన్నారు, కావున ఆ యొక్క కొండపోరు భూమిని గిరిజనులకు మంజూరు చేయాలని ఎ.రామారావు, గ్రామ ప్రజలు కోరారు.

పీరమష్టం మండలం కంబర గ్రామానికి చెందిన రాజాన విజయ కుమార్ సర్వేనెంబర్ 396లో 0. 35 సెంట్లు భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరారు.

పార్వతీపురం మండలం చిన్న బొండపల్లి గ్రామానికి చెందిన పి.పూర్ణిమ యం.13.67 సెంట్లు మరియు పల్లము భూమి 20.93 సెంట్లు ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదయిందని, ప్రభుత్వం వారు నుండి వచ్చే పథకాలకు నాకు అందడం లేదని కావున రెవెన్యూ రికార్డుల్లో గల తప్పులను సవరించాలని వినతి పత్రం సమర్పించారు.

సీతంపేట మండలం పులిపుట్టి గ్రామానికి చెందిన లిమ్మల సోములు సర్వేనెంబర్ 33 లో రెండు ఎకరాల భూమికి డి పట్టా మరియు ఆర్ ఓ ఆర్ పుస్తకము ఇచ్చి ఉన్నారని, కానీ ఇంతవరకు ఆడంగలలో నమోదు కాలేదని నా యొక్క భూమి ఆడంగలలో నమోదు చేయాలని అర్జీ అందజేశారు.

సీతంపేట మండలం పులి పుట్టి గ్రామానికి చెందిన బిడ్డిక. సురేంద్ర సర్వే నంబర్ 35లో 1. 89 సెంట్లు పోరంబోకు భూమిని గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నానని, నా భూమిని వేరే వారు ఆక్రమణకు పాల్పడుతున్నారని, నా భూమికి రీ సర్వే జరిపించి బి పట్టా మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.

కురుపాం మండలం తిత్తిరి గ్రామానికి చెందిన బి. లక్ష్మణయ్య టాంపల పాడు గ్రామంలో ఉన్న స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసియున్నానని, దానికి సంబంధించిన బిల్లులు ప్రభుత్వం వారు మంజూరు చేయాలని వినపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఏ. ప్రభాకర రావు, బి. సి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి. డి. రామచంద్ర రావు , జిల్లా ప్రజాశాకి అధికారి పి. వీర రాజు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, డి. ఆర్. డి. ఏ పి. డి వై. సత్యం నాయుడు, జిల్లా విద్యా శాఖాధి కారి జి.పగడాలమ్మ, జిల్లా పంచాయతీ ఇంగనీరింగ్ అధికారి కృష్ణాజీ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహిళలను సూపర్ ఉమెన్‌గా మార్చే ఆహారాలు



ఆఫీసు మరియు ఇంటి పని భారం కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపరు. కాబట్టి క్రమంగా, వారు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు మరియు దీని కారణంగా, అనేక ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

పురుషుల కంటే మహిళలకు ఎక్కువ పోషకాలు అవసరం. మహిళల వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపకపోతే కండరాల బలహీనత, రక్తపోటు, కాల్షియం లోపం వంటి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే, ఋతు నొప్పి, బలహీనత మరియు ఇనుము లోపాన్ని తొలగించడానికి మహిళలు తమ ఆహారాన్ని మార్చుకోవడం మంచిది.

రోజువారీ ఆహారంలో కొన్ని ఆహారాలు చేర్చబడినప్పుడు మహిళల మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

గూస్బెర్రీ(ఆమ్ల): గూస్బెర్రీ ఉత్తమ సూపర్ ఫుడ్స్ లో ఒకటి, ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు మరియు ఐరన్‌తో నిండిన గూస్బెర్రీ చర్మాన్ని ప్రకాశవంతంగా ప్రోత్సహిస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు మెరుగైన ఐరన్ శోషణలో సహాయపడుతుంది.

ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మరియు హార్మోన్ల సమతుల్యతను ప్రోత్సహించే సామర్థ్యం దీనిని మహిళల ఆరోగ్యానికి ఎలువైన ఆహారంగా చేస్తాయి.

ఖర్జూరం: ఖర్జూరంలో అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నందున మహిళల ఆరోగ్యానికి ఒక వరం. ఇనుము సమృద్ధిగా, ఖర్జూరాలు రక్తహీనతతో పోరాడుతాయి, అయితే వాటి ఫైబర్ జీర్ణక్రియలో సహాయపడుతుంది.

ఇందులో ఉండే సహజ చక్కెరలు త్వరగా శక్తిని అందిస్తాయి. అలాగే, ఖర్జూరాలు చర్మ ఆరోగ్యానికి ముఖ్యమైన విటమిన్‌లను కలిగి ఉంటాయి, ఇవి మొత్తం శ్రేయస్సు కోసం రుచికరమైన మరియు పోషకమైన ఎంపిక.

నువ్వు గింజలు: నువ్వులు మహిళల ఆరోగ్యానికి పవర్‌హౌస్‌గా నిలుస్తాయి. ఇందులో కాల్షియం, ఐరన్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఎముకల ఆరోగ్యాన్ని పెంచుతాయి, రక్తహీనతతో పోరాడుతాయి మరియు యాంటీ ఏజింగ్ ప్రయోజనాలను అందిస్తాయి.

లిగ్నాన్స్ ఉనికి హార్మోన్ల సమతుల్యతకు దోహదం చేస్తుంది, పోషకాహార మద్దతు మరియు మొత్తం శ్రేయస్సు కోసం వెలుకుతున్న మహిళలకు నువ్వులు ఆరోగ్యకరమైన అదనంగా ఉంటాయి.

కొబ్బరి: కొబ్బరికాయ స్త్రీల ఆరోగ్యానికి నిధి. ఇది మీడియం చైన్ ఫ్యాటీ యాసిడ్స్‌తో నిండి ఉంది, ఇది జీవక్రియ మరియు శక్తిని పెంచుతుంది. ఎలెక్ట్రోలైట్స్ అధికంగా ఉండటం వల్ల ఇవి ఆర్ద్రీకరణకు తోడ్పడతాయి.

చర్మ ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మరియు పోషకాలతో, కొబ్బరికాయలు మహిళల మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు.

నలుపు ఎండుద్రాక్ష: నల్ల ఎండుద్రాక్షలో ఐరన్ అధికంగా ఉంటుంది, అవి అలసటతో పోరాడుతాయి మరియు రక్త ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వాటి సహజ చక్కెరలు శీఘ్ర శక్తిని అందిస్తాయి మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మ ప్రకాశానికి దోహదం చేస్తాయి. నల్ల ద్రాక్షను ఆహారంలో చేర్చుకోవడం అనేది మహిళల మొత్తం శ్రేయస్సుకు తోడ్పడేందుకు ఒక తీపి మరియు పోషకమైన మార్గం.

కొబ్బరి పాలతో అందం



కొబ్బరి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కొబ్బరి నుండి మనకు చాలా పోషకాలు లభిస్తాయి. కొబ్బరికాయతో మన అందాన్ని పెంచుకోవచ్చు.

కొబ్బరి నీళ్ళు మరియు కొబ్బరి నూనె రెండూ కొబ్బరి నుండి సులభంగా పొందవచ్చు. మన చర్మ ఆరోగ్యం మరియు జుట్టు ఆరోగ్యంలో కొబ్బరి పాలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

కొబ్బరి పాలు చర్మం మరియు జుట్టుకు ఎందుకు మంచివి: కొబ్బరి పాలలో మాయిశ్చరైజింగ్ గుణాలు చాలా ఉన్నాయి. కొబ్బరి పాలు చర్మానికి మంచి మాయిశ్చరైజర్. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది.

కొబ్బరి పాలు మాయిశ్చరైజర్ ఎలా తయారు చేయాలి?

కొబ్బరి పాలను మాయిశ్చరైజర్‌గా ఉపయోగించవచ్చు. ఇది చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడుతుంది.

ఒక గిన్నె తీసుకుని అందులో అరకప్పు కొబ్బరి పాలు వేయాలి.

దీనికి 1 లేదా 2 టీస్పూన్ల గ్లిజరిన్ మరియు 1 టీస్పూన్ రోజ్ వాటర్ కలపండి.

ఇప్పుడు అన్నీ వేసి బాగా కలపాలి.

4-5 చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ లేదా లావెండర్ ఆయిల్ మరియు టీ ట్రీ ఆయిల్ కలపండి.

ఇప్పుడు దానిని ఒక కంటైనర్‌లోకి మార్చండి మరియు దానిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌లో ఉంచండి

తర్వాత దీన్ని మాయిశ్చరైజర్‌గా ఉపయోగించవచ్చు.

కొబ్బరి పాలు ఫ్రూట్: ఒక గిన్నెలో కొద్ది మొత్తంలో ఓట్స్ తీసుకోండి. ఇప్పుడు దానికి 1 లేదా 2 టీస్పూన్ల తేనె కలపండి. తర్వాత అందులో సగం కొబ్బరి పాలు వేసి 20 నిమిషాలు నానినివ్వాలి. 20 నిమిషాల తర్వాత కొబ్బరి ఫ్రూట్ తీసుకుని మీ చర్మంపై అప్లై చేయాలి. తర్వాత 10-15 నిమిషాల తర్వాత ఫ్రూట్‌ను నున్నితంగా రుద్దండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోవాలి. ఈ ఫ్రూట్ మీ ముఖం మరియు జుట్టు కుదుళ్లను శుభ్రపరుస్తుంది. ఇది మొటిమలను నివారించవచ్చు. ఈ ఫ్రూట్‌తో మెరిసే చర్మాన్ని పొందవచ్చు. మీరు దీన్ని మీ తలకు ఫ్రూట్‌గా కూడా ఉపయోగించవచ్చు.

కొబ్బరి పాలు కండీషనర్: జుట్టు మృదువుగా మెరుస్తూ ఉండాలంటే కొబ్బరి పాల కండీషనర్ బెస్ట్. ఒక కప్పు కొబ్బరి పాలను తీసుకుని అందులో 2 టీస్పూన్ల నిమ్మరసం, 1 టీస్పూన్ అలోవెరా జెల్ కలపాలి. తర్వాత జుట్టును కడగడానికి తేలికపాటి షాంపూని ఉపయోగించండి. తర్వాత ఈ కొబ్బరి పాల కండీషనర్‌ను తీసుకుని మీ జుట్టుకు పట్టించాలి. ఈ కండీషనర్ మీ జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. కొబ్బరి పాలు సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తాయి. కొబ్బరి పాలు సురక్షితమైనవి మరియు ప్రభావవంతమైనవి.

కొబ్బరి పాల వల్ల కలిగే ప్రయోజనాలు: కొబ్బరి పాలు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మానికి ఉపశమనం కలిగించడానికి ఉపయోగిస్తారు. ఎగ్జిమా మరియు సొరియాసిస్ వంటి చర్మ వ్యాధులను దూరం చేయడంలో సహాయపడుతుంది. కొబ్బరి పాలలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయి.

కొబ్బరి పాలలో విటమిన్ సి, ఇ, బి1, బి3, బి5 మరియు బి6 మరియు ఐరన్, సెలీనియం, కాల్షియం, మెగ్నీషియం మరియు ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది చర్మం మంచి ఛాయతో మరియు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. కొబ్బరి పాలలో ఆరోగ్యకరమైన ప్రోటీన్లు ఉంటాయి. ఇది జుట్టును బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

ప్రొటీన్ అతిగా తీసుకుంటున్నారా?

ఆరోగ్యంగా ఉండటానికి ప్రోటీన్ అత్యవసరం. కణజాలాల తయారీ, మరమ్మతు, దృఢత్వంలో ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రోగనిరోధక వ్యవస్థనూ మెరుగుపరుస్తుంది. ఎంజైములుగా పనిచేస్తూ ఒంట్లో జరిగే రకరకాల రసాయన చర్యలకు తోడ్పడుతుంది. ప్రోటీన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే ఉద్దేశంతో కొంతమంది.. వారి హై ప్రొటీన్ డైట్ తీసుకుంటూ ఉంటారు. ప్రోటీన్ ఎక్కువగా తీసుకుంటే.. కాల్చును తగ్గిస్తుందని, శరీరం పోషకాలు, హైబరేను గ్రహించుకోలేదని, జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. హై ప్రొటీన్ డైట్ తీసుకుంటే.. దీర్ఘకాలంలో శరీరంపై దుష్ప్రభావం చూపుతుందని నిపుణులు అంటున్నారు.

ఎంత ప్రొటీన్ తీసుకోవాలి..?

రోజుకు మనం ఎంత ప్రోటీన్ తీసుకోవాలనేది.. వయస్సు, లింగం, కార్యాచరణ, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. శరీరక శ్రమ ఎక్కువ చేయని వారు రోజుకు ప్రతి కిలోగ్రాము శరీర బరువుకు కనీసం 0.8 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఒక గంటకు పైగా తీవ్రత స్థాయి వ్యాయామాలు చేసే వారు, ప్రతి రోజు కిలో శరీర బరువుకు 1.2 - 1.7 గ్రాముల వరకు ప్రోటీన్ తీసుకోవాలని సిఫారసు చేస్తున్నారు.

బరువు పెరుగుతారు..

ప్రోటీన్ డైట్ తీసుకుంటే బరువు తగ్గుతారని నిపుణులు సూచిస్తుంటారు. అయితే, మన డైట్‌లో మితిమీరి ప్రోటీన్ తీసుకుంటే.. బరువు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ప్రోటీన్ అతిగా తీసుకుంటే.. శరీరం దాన్ని కొవ్వుగా స్టోర్ చేసుకుంటుంది, దాలని అమైనో యాసిడ్స్ బయటకు వెళ్లిపోతాయి. ఇది కాలక్రమేణా బరువు పెరిగే అవకాశం ఉంది. ప్రత్యేకించి, మీరు ప్రోటీన్ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఎక్కువ కేలరీలు తీసుకుంటే.

కిడ్నీలను దెబ్బతీస్తుంది..

హై ప్రొటీన్ డైట్.. కిడ్నీలను దెబ్బతీస్తుంది. ప్రోటీన్లను తయారు చేసే అమైనో ఆమ్లాలలోని అధిక నైట్రోజన్ కారణంగా ఇది సంభవిస్తుంది. కిడ్నీలు దెబ్బతింటే.. ప్రోటీన్ జీవక్రియ, అదనపు నైట్రోజన్, శరీరంలోని వ్యర్థాలను తొలగించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది.

క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది..

హై ప్రొటీన్ ఆహారాలు, ముఖ్యంగా రెడ్ మీట్ క్యాన్సర్ ముప్పును పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. రెడ్, ప్రాసెస్ చేసిన మాంసాన్ని ఎక్కువగా తింటే కొలొరెక్టల్, బ్రెస్ట్, ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరుగుతుందని నిపుణులు అంటున్నారు.

గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది..

హై ప్రొటీన్ డైట్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె సమస్యల ముప్పు పెరుగుతుందని అంటున్నారు. రెడ్ మీట్, ఫుల్ ఫ్యాట్ డైరీ ప్రొడ్స్‌లో ఉండే.. సంతృప్త కొవ్వు, కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని చెబుతున్నారు. అధ్యయనాల ప్రకారం, ఈ ఆహారాలు ముఖ్యంగా మహిళల్లో కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని పెంచుతాయి.

గోధుమ రొట్టె కంటే జొన్న రొట్టెలు ఎందుకు మంచివంటే..

బరువు తగ్గాలని చాలా మంది అన్నం బదులు రొట్టెలు తింటున్నారు. అయితే, పిటిలో ఏవి హెల్దీనో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇందులో భాగంగా చాలా మంది గోధుమ రొట్టెలు, జొన్న రొట్టెలు చేస్తుంటారు. ఈ రెండింటిలో ఏవి ఆరోగ్యానికి మంచిదో తెలుసుకోండి.

జొన్నలు.. మొక్కజొన్నలో విటమిన్స్, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. మొక్కజొన్నల్లో 100 గ్రాములకి 10 నుంచి 12 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాలను బలంగా చేస్తుంది. అదే విధంగా, మొక్కజొన్నలో నియాసిన్(విటమిన్ బి3), థయామిన్(విటమిన్ బి1), రిబోఫ్లేవిన్(విటమిన్ బి2) వంటి బి కాంప్లెక్స్ విటమిన్స్ ఉంటాయి. ఇవన్నీ శక్తిని పెంచుతాయి. జీవక్రియ నాడీ వ్యవస్థిరుని మెరుగ్గా చేస్తాయి. వీటితో పాటు చర్మం, దృష్టిలోపాల్ని దూరం చేస్తాయి.

జొన్నలతో లాభాలు.. జొన్నల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల రక్తానికి ఆక్సిజన్‌ని సరఫరా చేస్తుంది. దీంతో పాటు పొటాషియం ఉంటుంది. ఇది గుండె పనితీరుకి మంచిది. అదే విధంగా ఎముకల్ని బలంగా చేస్తుంది. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియని సులువుగా చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలని కంట్రోల్ చేస్తుంది. అంతేకాకుండా బరువు కంట్రోల్ చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా వాపుని తగ్గిస్తుంది. దీంతో పాటు ఇమ్యూనిటీ పవర్‌ని పెంచుతుంది. కాబట్టి, జొన్నల్ని మీ డైట్‌లో కచ్చితంగా చేర్చుకోండి.

గోధుమలతో పోలిస్తే.. గోధుమలతో పోలిస్తే జొన్నలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయిలని నెమ్మదిగా పెంచుతాయి. ఇవి మగరని కంట్రోల్ చేయడంలో, రక్తంలో షుగర్ లెవల్స్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి.

బరువు కంట్రోల్.. ఎక్కువ ఫైబర్ ఉన్న జొన్నల్ని తీసుకుంటే బరువు తగ్గుతారు. ఇది కడుపు నిండుగా మారేలా చేస్తుంది. కేలరీలు తక్కువగా తీసుకునేలా చేస్తుంది. జొన్నల్లోని పోషకాలు ఎముకలు, దంతాలని బలంగా మారుస్తాయి.

గుండెకి మంచిది.. జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో కెమికల్స్ ఉన్నాయి. ఇవి వాపు, కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. గుండె సంబంధిత సమస్యల్ని దూరం చేస్తుంది.

ఎలా తయారు చేయాలి.. ముందుగా జొన్న పిండిలో కొద్దిగా ఉప్పు వేడినీళ్ళతో మెత్తగా కలపండి.

దీనిని ముద్దలా తీసుకుని చేత్తో రొట్టెల్లా చేయాలి.

తర్వాత దీనిని మెల్లిగా ప్యాన్‌పై వేసి ఓ క్లీన్ తడిగుడ్డతో రొట్టెలని అద్దుకుంటూ కాల్చండి.

దీనిని వేడివేడిగా తింటే చాలా బాగుంటుంది.

పిల్లలు గుక్కపట్టి ఏడుస్తున్నారా?

పసి పిల్లలు చాలా సున్నితంగా ఉంటారు. తల్లిదండ్రులు ప్రతి క్షణం వారిని కనిపెట్టుకుంటూ, జాగ్రత్తగా చూసుకోవలసి ఉంటుంది. నిద్రపోయేటప్పుడూ, పాలిచ్చేటప్పుడూ, ఆడుకునేటప్పుడూ, ఏడ్చేటప్పుడూ ఇలా ప్రతిక్షణం వాళ్లను కంటికి రెప్పలా కాపాడుతూ ఉండాలి. పిల్లలు ఏడిస్తే తల్లి మనస్సు తల్లడిల్లిపోతుంది. కొన్ని సార్లు పసి పిల్లలు గుక్కపెట్టి ఎడుస్తూ ఉంటారు. ఇలాంటప్పుడు తల్లిదండ్రులు చాలా కంగారు పడుతుంటారు. పిల్లలు ఏడుస్తూ శ్వాస తీసుకోవడం ఆపేస్తారు. కొన్నిసార్లు నీలి రంగులోకి కూడా మారిపోతుంటారు. ఇది చూసి తల్లిదండ్రులు చాలా భయపడి తుంటారు. పిల్లలు గుక్కపట్టి ఏడవటం, ఊపిరి తీసుకోకుండా ఏడవటం సాధారణ సమస్య. ఇది దాదాపు 60 శాతం మంది పిల్లలలో కనిపిస్తుందని అన్నారు. మీ చిన్నారి ఇలాగే ఎడుస్తుంటే ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో మీరు తెలుసుకోవాలసి ఉంటుంది. మీ పిల్లలు గుక్కపట్టి ఏడుస్తున్నప్పుడు వారిని ఊపిరి పీల్చుకునేలా చేయాలో చూద్దాం.

ప్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్: పిల్లలు గుక్కపెట్టి ఏడవటాన్ని ప్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్ లేదా ప్రీత్ హోల్డింగ్ స్పెల్ అని అంటారు. ఈ పరిస్థితి ఎక్కువగా 2 నెలల నుంచి 2 సంవత్సరాల మధ్య పిల్లల్లో కనిపిస్తుంది. ప్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్ అనేది పిల్లలు ఏడుస్తూ ఊపిరి పీల్చుకోవడం మర్చిపోయే పరిస్థితి. ఇది 1 నుంచి 2 నిమిషాల వరకు జరగవచ్చు. కొన్నిసార్లు పిల్లల పెదవులు, ముఖం నీలం రంగులోకి మారుతుంది. ఈ సమయంలో, పిల్లలు ఏడుస్తున్నట్లు నోరు తెరుస్తారు, కానీ శబ్దం వేయరు.

మేల్కొన్నప్పుడు ఇది జరుగుతుంది :

ప్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్‌లో కొన్నిసార్లు పిల్లలు స్పృహ కోల్పోయే అవకాశం ఉంది. పిల్లలు తిరిగి నార్మల్ అవ్వడానికి 2 నిమిషాలు పడుతుంది. ప్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్ వాళ్లు మేల్కొన్ని ఉన్నప్పుడే.. జరుగుతుంది.

పిల్లల గుక్కపట్టి ఏడుస్తున్నప్పుడు ఏమి చేయాలి?

పిల్లలు గుక్కపట్టి ఏడుస్తున్నప్పుడు, వాళ్లు శ్వాస తీసుకోవడం ఆపేస్తే.. వాళ్లను ఒకవైపుకు తిప్పండి. ఈ సమయంలో ఎట్టిపరిస్థితుల్లో ఎత్తుకోవద్దు. వెంటనే వాళ్ల భుజాలపై చిన్నగా తడమాలి, ఇలా చేస్తే.. ఊపిరి పీల్చుకోవడం స్టార్ట్ చేస్తారు.

ఐరన్ లోపం ఉంటే: మీ పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంటే ఐరన్ లోపం ఉండే అవకాశం ఉంది. మీరు వైద్యులను సంప్రదించి, ఐరన్ సప్లిమెంట్స్ ఇవ్వడం మేలు.

మధుమేహాన్ని కట్టడి చేసే ఆవాలు

మధుమేహం వ్యాధితో బాధపడేవారు చాలా మంది ఉన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం లేదు. అయితే కొన్ని ఆహార నియమాలను పాటించడం ద్వారా దానిని నియంత్రించవచ్చు. ఈ వ్యాధికి ఆవాలు దివ్యౌషధంగా పని చేస్తాయి. వీటితో కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసు కుందాము. కప్పు ఆవాలను పొడి చేసుకుని కొద్దిగా నూనె కలిపి ఇడ్లీ, దోసె వంటి వాటిక సైడ్‌డిష్‌గా తింటే మేలు చేస్తుంది. ఆవాల పొడికి ఉల్లి ముక్కలు, అల్లం పేస్ట్, ఉప్పు, చిటికెడు పసుపు వేసి వేయించి తీసుకుంటే మధుమేహం అదుపులో ఉంచవచ్చు.

ఆవాల పొడిని రోజుకు మూడు పూటలా స్నూన్ మోతాదులో తీసుకుంటే రక్తంలోని షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. ఆవాలలోని విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో దోహద పడతాయి. శరీరానికి అవసరమైన పోషక విలువలను అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఆవాలను నెయ్యిలో వేయించి అందులో కొద్దిగా ఉప్పు, కరివేపాకు చేర్చి పొడిలా చేసుకుని తింటే మధుమేహం అదుపులో వుంటుంది. కప్పు చెరుగులో కొద్దిగా ఆవాల పొడి, ఉప్పు, కొత్తిమిర వేసి తింటే రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. తరచుగా ఆవాలలో చేసిన ఆహార పదార్థాలు తీసుకుంటే ఎలాంటి అనారోగ్య సమస్యలైనా తొలగిపోతాయి.

వేరుశనగ పప్పు ఎందుకు తినాలో తెలుసా?

వేరుశనగ పప్పు. ఇవి చర్మ సౌందర్యం, యవ్వనాన్ని పెంచడానికి దోహదం చేస్తాయి. నానబెట్టిన వేరుశెనగ గింజలను తినడం వల్ల చర్మం యవ్వనంగా ఉంటుంది. వేరుశెనగ తింటే చర్మం బిగుతుగా మారుతుంది. వేరుశెనగ గింజలు తినడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.

వేరుశనగ పప్పులు తింటుంటే వాటితో మెరుగైన గుండె ఆరోగ్యం లభిస్తుంది.

వేరుశనగ తింటుంటే బరువు నియంత్రణలో వుంచుకోవచ్చు.

మెదడు పనితీరును నిర్వహించడంలో ఇవి దోహదపడతాయి.

డయాబెటిస్ రిస్క్ తగ్గాలంటే వేరుశనగ పప్పును తగు మోతాదులో తినవచ్చు.

మెరుగైన జీర్ణ ఆరోగ్యం వేరుశనగ పప్పులలో లభిస్తుంది.

వేరుశెనగ గింజలను తీసుకోవడం వల్ల చర్మం పొడిబారడం, ముడతలు, ఫైన్ లైన్స్ వంటివి పోగొట్టుకోవచ్చు.

వేరుశనగలను వేయించి, తేనెతో కలిపి తీసుకుంటే మొటిమల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

సొరియాసిస్, ఎగ్జిమా వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందాలంటే వేరుశెనగలు తింటుండాలి.

20 వ వార్డులో వైఎస్ఆర్ 75 వ జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 20వవార్డులో పెదవాల్టేరు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో మన ప్రియతమ నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమంలో 20వ వార్డు ప్రెసిడెంట్ మద్ది పోలిరెడ్డి. బి రమాదేవి. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్పర్సన్. పండరీ బాయి. పి ప్రసాద్ రెడ్డి. బోర ఆంజనేయులు రెడ్డి. నాయకులు కార్యకర్తలు మహిళలు అందరూ పాల్గొన్నారు.

వైయస్సార్ కు ఘన నివాళులర్పించిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి ని పురస్కరించుకొని రెండవ జోన్ 13, 9 వ వార్డుల పరిధిలోని ఆరిలోవ, జోడిగుడ్లిపాలెం తదితర ప్రాంతాలలో ఆయా వార్డు కార్పొరేటర్లు కెల్లా సత్యనారాయణ సునీత స్వాతి దాస్ లతో కలిసి ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పేద ప్రజల అద్భుదయానికి, సంక్షేమానికి ఎంతో కృషి చేసి వారి మనలను పొందిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా రాష్ట్రం అంతా ఒక పండుగ వాతావరణంలో ఆయన కు నివాళులర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే తొమ్మిదవ వార్డులో ఆయన విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి పేద ప్రజలకు దుప్పట్లు పంచడం జరిగిందని మేయర్ తెలిపారు

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కోలా గురువులతో పాటు తోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంతరాలను తొలగించడమే సహకార బ్యాంకుల ఉద్దేశ్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సహకారం లేనిదే మనిషి మనుగడ సాగదని విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు.102 వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు ప్రధాన కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రాఘవేంద్రరావు మాట్లాడుతూ సహకార దృక్పధం తోనే వ్యవస్థలు అభివృద్ధి చెందుతాయన్నారు. వస్తుమార్పిడి ద్వారా సహకారం అందించుకున్న రోజుల నుండి మారుతున్న కాలానికి అనుగుణంగా సహకార వ్యవస్థలోనూ మార్పులు వచ్చాయన్నారు. సమాజంలో అంతరాలను తొలగించేందుకు వీలుగా వెనుకబడిన వర్గాలకు బ్యాంకింగ్ సేవలు అందించడమే సహకార బ్యాంకుల ముఖ్య ఉద్దేశమన్నారు.కార్యక్రమం లో బ్యాంకు సీనియర్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, ప్రధాన కార్యదర్శి, జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొని సహకార బ్యాంకింగ్ వ్యవస్థ విశిష్టతను తెలియజేశారు. ప్రపంచ జనాభాలో 12 శాతం మంది పలు సహకార సంస్థ లతో అనుబంధం కలిగిఉన్నారని పేర్కొన్నారు. సహకారం ఒక జీవన విధానమని వివరించారు. అంతర్జాతీయ సహకార కూటమి స్థాపన యొక్క శతాబ్ది కి గుర్తు గా జులై 1995 మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం ప్రకటించారని తెలిపారు. అప్పటి నుండి ప్రతి ఏటా జూలై మొదటి అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఐక్యరాజ్యసమితి 2025 ను 2 వ అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించి సహకారరంగ విశిష్టతను ప్రచారం చేయాలని సభ్య దేశాలకు పిలుపు నిచ్చిందన్నారు. సహకార రంగం మరింతగా బలోపేతం కావడానికి బాధ్యత గా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ డైరెక్టర్లు సిరిపూరి రామచంద్రరాజు, జేవీ సత్యనారాయణ మూర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. రామకృష్ణ, సంస్థ సీఈఓ పి. వి నరసింహమూర్తి, డిప్యూటీ కార్యదర్శి వి. వి. బి వరలక్ష్మి,జనరల్ మేనేజర్ ఏ. వి. రామకృష్ణా రావు , సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మణ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దాం

బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ప్రముఖుల పిలుపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజంలో బ్రాహ్మణుల మనుగడకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని వివిధ వర్గాలకు చెందిన బ్రాహ్మణ ప్రముఖులు పిలుపునిచ్చారు. వైజాగ్ బ్రాహ్మిన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యవం లో ఆదివారం విశాఖపట్నం లో జరిగిన ఆత్మీయ కలయికలో ఉన్నత హోదాల్లో ఉన్న బ్రాహ్మణ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో ప్రత్యేక అతిధిగా పాల్గొన్న యువ రాజకీయ వేత్త ద్రోణంరాజు శ్రీవాత్సవ్ మాట్లాడుతూ సమాజం లోని అందరూ బాగుండాలి అని కోరుకునే వారిలో మొట్టమొదట వారు బ్రాహ్మణులేనన్నారు. అలాంటి బ్రాహ్మణులూ నేడు దుర్భర స్థితి లో ఉన్నారని, వారి లో మనో ధైర్యం నింపవలసిన భాద్యత అందరిపై ఉందన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా, వ్యాపార రంగాల్లో బ్రాహ్మణుల ఎదుగుదలకు అవరోధం కల్గించే శక్తులు ఎన్నో ఉన్నాయని, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయి కార్యాచరణకు శ్రీకారం చుట్టాలన్నారు.

ప్రముఖ న్యాయవాది, కె,వి నరసింహ మూర్తి మాట్లాడుతూ బ్రాహ్మణుల సమస్యలు తెలియచేసుకునేందుకు , వివిధ సంఘాల సమావేశాలు నిర్వహించేందుకు తగిన ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ భవన్ కు కొంత స్థలాన్ని కేటాయించిందని, దానికి కంచె కూడా వేశామన్నారు. అయితే ప్రభుత్వ విభాగం చేసిన తప్పిదం వల్ల ఆ స్థలం సందిగ్ధం లో ఉందన్నారు. బ్రాహ్మణ సంఘాల పేరిట ఇవ్వవలసిన ఆ స్థలాన్ని బ్రాహ్మణ కార్పొరేషన్ - దేవాదాయ శాఖా సంయుక్త పేరిట ఇవ్వడం తో దానికి క్లియరెన్స్ లో జాప్యం జరిగిందన్నారు. అయితే త్వరలోనే తాత్కాలికంగా బ్రాహ్మణ ప్రతినిధుల సమన్వయము కోసం ఒక కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఏపీ బ్రాహ్మణ ఐక్య వేదిక కన్వీనర్ శాయిరామ్ సివిఎస్ (డి ఎన్ ఎస్) మాట్లాడుతూ సమాజంలోని అన్ని శాఖలు, ప్రొఫెషనల్ ప్రతినిధులతో సమన్వయము చేస్తూ కార్యాచరణ నిర్వహిస్తున్నామన్నారు. త్వరలోనే బ్రాహ్మణ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి, తద్వారా బ్రాహ్మణ ప్రతినిధులు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపే విధంగా అందరితోనూ సమన్వయము చేస్తున్నామన్నారు. సమాజానికి బ్రాహ్మణ సామాజిక వర్గం చేస్తున్న సేవ, కార్యక్రమాలను ప్రజలందరికి తెలిసే విధంగా మీడియా ప్రసార మాధ్యమాల ప్రతినిధులనూ కూడా భాగస్వాముల్ని చేస్తున్నామన్నారు.

ప్రముఖ వైద్యులు, రంగరాయ మెడికల్ కళాశాల విభాగాధిపతి డా. విజయ్ శేఖర్ మాట్లాడుతూ రిజర్వేషన్ లు ఉన్నప్పడికి నేటి తరం యువత ఎంబిబిఎస్ లో సీట్లు పొందగలుగుతున్నారు, అయితే పిజి స్పెషలైజేషన్ లో మాత్రం సీట్లు రావడం లేదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రత్యేక పేయింగ్ గెస్ట్ లేక హాస్టల్ వసతి ఏర్పాటు చేసుకోవడం ఎంతో అవసరం అన్నారు. వైద్య పరమైన సలహాలు, సేవలు అందించేందుకు వైద్య గాయత్రీ పేరిట ఒక టీమ్ కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. బ్రాహ్మణ సమాజం కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు

వైజాగ్ బ్రాహ్మిన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కావూరి చరణ్

మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా తమ సంస్థ తరపున బ్రాహ్మణ సమాజానికి చేయూత అందిస్తున్నామన్నారు. తమ సంస్థ లో ఎటువంటి సభ్యత్వ రుసుము లేదని, నిరంతరం సమాజానికి సేవ చేసేందుకు తమ బృందం సిద్ధంగా ఉందన్నారు. తమ సంస్థ గౌరవ అధ్యక్షులు టిఎస్సార్ ప్రసాద్ సూచనల మేరకు నేటి వరకూ వందలాది మంది విద్యార్థులకు మెరిట్ పురస్కారాలు, నోట్ పుస్తకాల పంపిణీ, వైద్య సదుపాయం, ప్రముఖులకు సముచిత సత్కారాలు, నిర్వహించామన్నారు.

వికెబి ఏపీ ఎస్ ఎస్ ఎస్ అధ్యక్షులు నెమ్మలూరి శివగణేష్ మాట్లాడుతూ అర్చక పురోహిత సంఘం నుంచి బ్రాహ్మణ సమాజానికి సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత కొంత కాలంగా బ్రాహ్మణుల్లో చిరు వ్యాపారులకు ప్రోత్సాహకంగా బ్రాహ్మణ బజార్, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

కార్యక్రమం లో సంస్థ సభ్యులు దివాకర్, హనుమంతరావు, మహంతి, కెజిహెచ్ డెప్యూటీ సూపరెంటెండెంట్ డా. వాణి, ఎయు విశ్రాంత అధ్యాపకులు డా. రవి, న్యాయవాదులు శ్రీ చరణ్, సుబ్రహ్మణ్యం, శంకర్ నీలు, రామభద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ విశాఖ నూతన కార్యవర్గ సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ విశాఖ నూతన కార్యవర్గం స్థాపన వేడుక ఒక ప్రవేట్ హోటల్లో అత్యంత సందడిగా నిర్వహించారు. 2024 -25 అధ్యక్షునిగా మహమ్మద్ యాసీన్, కార్యదర్శిగా చింతా నేతాజీ భాద్యతలు చేపట్టిన ఈ వేడుకలో స్థాపన

అధికారిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్ కిషోర్ కుమార్ వ్యవహరించారు. విశాఖపట్నం ఎంపీ ఎమ్ శ్రీభరత్ ముఖ్య అతిధిగా, జాన్సన్ కంట్రోల్స్ హిటాచి ఎయిర్ కండిషనింగ్ సోలుషన్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ వాసుదేవన్ గౌరవ అతిధిగా హాజరైన స్థాపన వేడుకలో పలువురు రోటేరియన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేసారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్ చేస్తున్నసేవా కార్యక్రమాలు మరపురానివని కొనియాడారు. విశాఖలో రోటరీ క్లబ్ నిస్వార్థంగా చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. నూతనంగా భాద్యతలు చేపట్టిన అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ యాసీన్,చింతా నేతాజీ మాట్లాడుతూ ఇంతవరకు విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించిన పూర్వ అధ్యక్ష కార్యదర్శులు పీ నాగరాజు,బీ శంకర రావు,ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.తమ సారధ్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, నిరుపేద చిన్నారులకు చదువుకు ఆర్థిక సహాయం,ఉచిత ఆరోగ్య శిబిరాలు తదితర కార్యక్రమాల విస్తృతస్థాయిలో చేపడతామని మహమ్మద్ యాసీన్,చింతా నేతాజీ తెలిపారు.

టీచర్ అనే పదంలో తెలియని శక్తి ఉంది

హోం మంత్రి వంగలపూడి అనిత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సత్యాస్ లక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్లో పి ఆర్ టి యు అధ్వర్యంలో జరిగిన ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత హజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి సన్మానించారు. టీచర్ అనే పదంలో తెలియని శక్తి ఉందని హోం మంత్రి అనిత అన్నారు. మహోన్నతమైన వృత్తి- ఉపాధ్యాయవృత్తి అన్నారు. గత ఐదు సంవత్సరాలగా టీచర్స్ పోరాటం చేసారని, ఉపాధ్యాయుల పోరాటంలో న్యాయం ఉందన్నారు. పాఠశాలలో ఉపాద్యాయులు పాఠాలు చెప్పకుండా కంకర, సిమ్మెంట్ కు ఫోటోలు తీసుకుంటే- ఉత్తమ ఫలితాలు ఎలా వస్తాయన్నారు. రాష్ట్రంలో ట్రిబుల్ ఇంజిన్ సర్కార్ ఉందన్నారు. చంద్రబాబు నన్ను తండ్రిలాగ ప్రోత్సహించారని చెప్పారు.అనంతరం మంత్రిని సన్మానించిన ఉపాధ్యాయులు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శ్రీ జగన్నాథుని రథోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): టౌన్ కొత్త రోడ్లోని శ్రీ జగన్నాథ స్వామి వారి తొలి రథయాత్ర నేత్రపర్వంగా జరిగింది.సుభద్ర శాంతి కల్యాణం అనంతరం ఉదయం శ్రీ జగన్నాథ స్వామివారిని ఆలయం నుండి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం బయట ఉన్న రథంపై వేంచేయించారు. ఆ తర్వాత రథం పై ఉన్న శ్రీ జగన్నాథస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించాక భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ జగన్నాథ స్వామి వారి దర్శించుకున్నారు.రథయాత్రను ప్రారంభించేందుకు ఆదివారం మధ్యాహ్నం దేవస్థానం వద్దకు విచ్చేసిన విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ

శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు,వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆయన రథంపై వేంచేసియున్న స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు,విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.రథంపై వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదమంత్రాలు,మంగళ వాయిద్యాల మధ్య ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ లు రథం వద్ద కొబ్బరికాయలు కొట్టి రథంకు కట్టిన తాడును ముందుకు లాగి రథయాత్రను ప్రారంభించారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథం మెయిన్ రోడ్డు గుండా చౌల్ట్రీ వద్దకు చేరుకుంది. ఈ రథాన్ని శ్రీ ఎంబర్మన్నార్ స్వామి దేవాలయం, శ్రీకోదండరామస్వామి ఆలయాల్లో వేంచేసియున్న శ్రీ జగన్నాధుని రథాలు అనుసరించాయి.ఈ రథయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దీంతో మెయిన్ రోడ్డులో ఆధ్యాత్మిక శోభ వెళ్లివిరిసింది.శ్రీహరి భక్త సేవా సంఘంతో పాటు ఇతర సంస్థలు ఈ రథయాత్రలో పాల్గొని హరినామ సంకీర్తనలు ఆలపించాయి. పెద్ద ఎత్తున సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి.ఈ వేడుకల్లో దేవస్థానం ఫెస్టివల్ ఆఫీసర్ మరియు దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష,ఆలయ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డి,ఎంబర్ మన్నార్ స్వామి ఆలయ ఈఓ నీలిమ, కరకచెట్టు పోలమాంబ ఆలయ ఈఓ కె.గాయత్రి,కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు ఉరుకూటి నారాయణరావు, సింహాచలం దేవస్థానం మాజీ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు, ఆలయ అర్చకులు పి. జగన్నాథాచార్యులు, పి. రంగనాథాచార్యులు, సురేష్ వివిధ దేవస్థానాల సిబ్బంది,తెలుగుదేశం మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వాకర్స్ క్లబ్ అనకాపల్లి , ఉషా ప్రైమ్ హాస్పిటల్ అనకాపల్లి వారు సంయుక్తంగా ఉచిత మెడికల్ క్యాంపు స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ నందు ఆదివారం జరిగింది. ఈ వైద్య శిబిరంలో బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ క్యాంపు లో సుమారుగా 110 మంది పరీక్షలు చేయించుకున్నారు.

డాక్టర్ బి శ్రీనివాసరావు ,. రాజేష్ మార్కెటింగ్ మేనేజర్తో పాటు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు భీశెట్టి రామకృష్ణ, కార్యదర్శి, ఎల్లపు సాంబశివరావు(శివ) కోశాధికారి, రాపేటి నారాయణ రావు, డాక్టర్ డి డి నాయుడు, డాక్టర్ కె వీరభద్రరావు,బీవీ రమణ, బుద్ధ అప్పారావు, టీఎస్ అప్పారావు, ఎంటి రామారావు, దాడి అప్పలనాయుడు, ఆడారి రామకృష్ణ, కొమ్మోజు రామకృష్ణ, అరుణాచలం, కృష్ణమూర్తి, జగ్గారావు, కాండ్రేగుల సాంబశివరావు, సన్యాసిరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వెంకు పాలెంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో గల వెంకపాలెం గ్రామంలో సుపరిపాలకుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగా. కార్యక్రమంలో అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు , మాజీ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ వైయస్సార్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలను కొనియాడారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు ఎంపిటిసి రాపేటి వెంకటేష్ , ఆడారి సూరి

అప్పారావు, సీతానగరం వర్మ రాజు, వీసరపు ఎరుకునాయుడు, కొత్తపల్లి శ్రీను, వైస్ సర్పంచ్ దాడి అప్పారావు, రాపేటి ,నాయుడు ,బుద్ధ ఆదిబాబు, ఆడారి రాము, పాల్గొన్నారు.

పరవాడలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు

పరవాడ, (విశాఖ సమాచారం): మండల కేంద్రమైన పరవాడలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి, శ్రీనివాసరావు , జడ్పీటీసి పైల సన్యాసి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోనరావారావు, సీనియర్ నాయకుడు చుక్క రామునాయుడు పూలమాలలువేసి నివాళులర్పించి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ పైల వెంకటలక్ష్మి, శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజారంజక పాలన అందించి అందరి హృదయాలలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని, రాజశేఖర్ రెడ్డి ఆశయాలను మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అయన బాటలో నడిపి ప్రజా రంజక పాలన అందించారని , ఆరోగ్యశ్రీ దాతగా ,జలయజ్ఞం స్ఫూర్తి ప్రదాతగా ,ప్రజల ఆరోగ్యం పట్ల వ్యవసాయం పట్ల ,అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనేత ఆశయ సాధనం కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ బీచ్ లో

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖ రామకృష్ణ బీచ్ లో నగర మేయర్ శ్రీమతి హరివెంకట కుమారి గారు అధ్వర్యంలో జరిగిన మహానేత స్వర్గీయ డాక్టర్ శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 75 వ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి గారు.ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు,ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ గౌ"శ్రీ వై.వి సుబ్బారెడ్డి గారు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు గారు,జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు గారు,శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వరుదు కళ్యాణి గారు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు,సమన్వయకర్తలు,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ,రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు,సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు,బూత్ కన్వీనర్లు & సభ్యులు, సచివాలయం కన్వినర్లు,గృహ సారథులు, కార్యకర్తలు అభిమానులు ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా, వైద్యం, తాగునీరు పై ప్రత్యేక శ్రద్ధ

పార్వతీపురం, (విశాఖ సమాచారం): విద్యా, వైద్యం, తాగు నీరు పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని,ఊరంతా ఒక్కటయింది మంచిది గెలిపించాలని ఊరు వాళ్ళంతా ఆలోచన చేశారు తెలుగుదేశం ప్రభుత్వాన్ని మళ్ళీ తీసుకురావాలని మీ ఆదరణకు కృతజ్ఞత లని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మండలం లోని పెదబొండపల్లి గ్రామంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేసారు. పార్వతీపురం మండలం పెద బొండపల్లి లో రాయితీ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని అన్నారు ఈ గ్రామంలోనే కాదు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని రైతులు ఆనందంగా ఉండాలని అందుకు ప్రభుత్వ పరంగా ఏమి రావాలో అవన్నీ అందించే చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు ప్రస్తుతం పది తర్వాత 11 సంఖ్యను ఎవరు రాయడం లేదు వైయస్సార్సీపి అని రాస్తున్నారు ఆ నెంబర్ పేరు ఇప్పుడు వైఎస్ఆర్సిపి గా మారిందని చలోక్తి విసిరారు పంచభూతాలను వదలని వైకాపా ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వచ్చింది అని ఆయన అన్నారు.ఇసుక, గనులు, గాలి, నీరు దేనిని విడిచిపెట్టకుండా ఆక్రమణలు వైకాపా నాయకులు చేశారని ఆరోపించారు. ప్రకృతికి కోపం వచ్చినా ప్రజలకు ఆగ్రహం వచ్చినా ఎవరూ మనగలగలేరని ఇటీవల జరిగిన ఎన్నికల్లో రుజువు చేశారని అన్నారు .ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే అడుగులు పడుతున్నాయని ఎన్డీఏ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర వివరించారు. విద్య వైద్యం తాగునీరు సాగునీరు తదితర అన్ని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టులకు పెద్దపీట వేశారని తర్వాత వచ్చిన వైకాపా వాటిని పూర్తిగా విస్మరించిందని పాలవరం నుంచి మందలాల్పి ప్రాజెక్టులకు కనీసం పనులు చేపట్టలేదని అన్నారు అన్ని వర్గాల వారి అభ్యున్నతే తెలుగుదేశం ,జనసేన బాజపాధ్యయమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొట్టపు వెంకటనాయుడు, రౌతు వేణు, బొల్లా సీతారాం, చంద్రమౌళి, కొండపల్లి, పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వై.ఎస్.ఆర్ జయంతి వేడుకలు : "వాసుపల్లి"

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): దివంగత ముఖ్యమంత్రి, మహనేత వైఎస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ముందుగా 29వ వార్డు జగదాంబ జంక్షన్ వద్ద పీతలవాసు, బాపు ఆనంద్ అధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి కొండ రాజీవ్ తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేదలకు చీరల పంపిణీ చేశారు. 30వ వార్డులో తాడి పీధి కార్పొరేటర్ కొండమ్మ, సత్యనారాయణ, 39వ వార్డులో లక్ష్మి టాకీస్, వైసీపీ సీనియర్ నాయకులు కొల్లి సింహాచలం, 35వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు అలుపున కనక రెడ్డి, 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి అధ్వర్యంలో జరిగిన వైయస్సార్ జయంతి వేడుకలకు వాసుపల్లి హాజరై నివాళుల్ పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేసి వైసీపీ శ్రేణుల్లో సూతన ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడు వైఎస్సార్ అని అన్నారు. గడచిన ఐదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజన్న ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లారని అన్నారు. రాజకీయంలో గెలుపోటములు సహజమై అయినప్పటికీ ప్రజలకే తెలియని ఓటమినీ ఎదురు చూసామన్నారు. వైయస్సార్ జయంతిలో మళ్లీ ప్రజల ముందుకు రావడం జరిగిందని, పేదల పక్షన నిలబడే వైసిపి పార్టీ ప్రజల పక్షన ఇకపై పోరాడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ వైసీపీ శ్రేణులు మూగి శ్రీనివాస్ ముజీబ్ ఖాన్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా జగన్నాధుని రథోత్సవం



అనకాపల్లి, (విశాఖ సమాచారం): అనకాపల్లి గవరపాలెం అగ్రహరంచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ స్వామివారిని రథంపై అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ దంపతులు, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మాజీ విశాఖ జిల్లా అధ్యక్షుడు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి గుచ్చి (వైభవ) అధికారులు సాగతం పలికారు. ముఖ్య అతిథులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. డీఎస్పీ అప్పల రాజు, పట్టణ సీఐ శంకరావు అధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ రథయాత్ర గవరపాలెం ఆలయ వద్దనుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా సాయి గుడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్ర జ్యామ్ము హాలు కు చేరుకుంది. రథోత్సవంలో పులి వేషాలు తీన్మార్, కోలాటాలు తప్పేగు గుళ్ళు, పొదుగు కాళ్ల మనుషులు తదితర నేలవేశాలు చాటువేసుకున్నాయి. రథోత్సవంలో పెద్ద సంఖ్యలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి, ఆలయం ఈవో రాజా సులోచన, డైరెక్టర్లు. రమేష్, అనకాపల్లి మోహన్ రావు, బోడ్డేడ వెంకట చలపతిరావు, కాంట్రేగుల వెంకట పీర అప్పారావు, బుగత కోదేశ్వరరావు, యల్లమల్లి ధనలక్ష్మి, బుద్ద లక్ష్మి అప్పారావు, శరగడం కృష్ణ టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కూర్మావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): అనకాపల్లి గవరపాలెం అగ్రహరంచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి స్థానిక గూడ్స్ షెడ్ వద్దనున్న ఇంద్ర జ్యామ్ము మందిరంకు చేరుకొని సోమవారం భక్తులకు కూర్మ అవతారంలో దర్శనమిచ్చారు.

ఈ కార్యక్రమం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా దాడి బుజ్జి, ఆలయం ఈవో రాజా సులోచన, ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ,డైరెక్టర్లు. బొండా రమేష్, అనకాపల్లి మోహన్ రావు, బోడ్డేడ వెంకట చలపతిరావు, కాంట్రేగుల వెంకట వీర అప్పారావు, బుగత కోదేశ్వరరావు, యల్లమల్లి ధనలక్ష్మి, బుద్ద లక్ష్మి అప్పారావు, శరగడం కృష్ణ టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పెదముషిడివాడ లో ఫార్మా వ్యర్థాల డ్రమ్ములు ప్రత్యక్షం...

పరవాడ, (విశాఖ సమాచారం): పరవాడ ఫార్మా పరిశ్రమ యాజమాన్యాలు బరితెగిస్తున్నాయి. ప్రమాదకర విష రసాయన వ్యర్థ జలాలను ఎక్కడ బడితే అక్కడ విడిచి పెడుతున్నారు. ఇలాంటి ఘటనే పరవాడ మండలం పెదముషిడివాడ బచ్చల బందలో సోమవారం వెలుగు చూసింది. జబ్బీ హైస్కూల్ ఎదురుగా గల బచ్చల బందలో ఫార్మా వ్యర్థ రసాయనాలతో కూడిన డ్రమ్ములు తెల్లారే సరికి ప్రత్యక్షమయ్యాయి. ఆదివారం రాత్రి ఫార్మా పరిశ్రమల నుంచి తీసుకొచ్చి కెమికల్ డ్రమ్ము ను గుట్టు చప్పుడుగా ఇక్కడ పడేసినట్లు స్థానికులు చెప్పుచున్నారు. పంట పొలాలకు సాగునీరందించే చెరువుల్లో ఇలా బహిరంగంగా ప్రమాదకర కెమికల్ డ్రమ్ములను విడిచి పెట్టడంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పాడి పశువులను కూడా ఇదే ప్రాంతంలో వేపుకుంటూ ఉంటామని, ఇలాంటి ప్రాంతాన్ని కలుషితం చేయడం దుర్మార్గమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్యాస్పాక్ కంట్రోల్ బోర్డు అధికారులు స్పందించి ఈ ఘటనకు పాల్పడిన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

అట్టహాసంగా జానకిరామరాజు జన్మదిన వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు జన్మదిన వేడుకలు అదివారం పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా జరిగాయి. స్థానిక రింగ్ రోడ్డు లో ఉన్న జానకి రామరాజు జన్మదిన వేడుకలలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . సందర్భంగా జన్మదిన కేకును భరత్ వైస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ కట్ చేసి జానకిరామరాజుకు తినిపించారు. పార్టీ నాయకులు జానకిరామరాజును గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు జూజుల రమేష్ కెంచ నాయుడు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైళ్లలో 3ఎ, 2ఎ గురించి తెలుసు.. మరి ఈ 3ఈ, ఈఎ గురించి తెలుసా?

రైళ్లలో ప్రయాణించేవారికి ఏసీ, నాన్ ఏసీ క్లాసుల విభజన గురించి తెలిసే ఉంటుంది. ఏసీలో కూడా మళ్లీ తరగతులు ఉంటాయి. ముఖ్యంగా దూర ప్రయాణాలకు ట్రైన్ టికెట్లు బుక్ చేసే సమయంలో ఈ తరగతుల గురించి అవగాహన ఉండాలి. సాధారణంగా ఎస్ఎల్ 3ఎ, 2ఎ క్లాసుల గురించి అందరికీ సుపరిచితమే. టికెట్ బుక్ చేసేటప్పుడు సీసీ, ఈసీ, 3ఈ, ఈఎ వంటివి దర్శనమిస్తుంటాయి. ఇంతకీ ఆ కోడ్‌లు ఏ తరగతులను సూచిస్తాయి? మొత్తంగా ఎన్ని రకాల తరగతులు ఉన్నాయి?

1ఎ లేదా ఫస్ట్ ఏసీ

ఇండియన్ రైల్వేస్‌లో ఫస్ట్ క్లాస్ ఏసీ స్లీపర్‌ను 1ఏగా పేర్కొంటారు. ఇందులో 4 లేదా 2 బెర్తులతో కూడిన కంపార్టమెంట్లే ఉంటాయి. సైడ్ అప్పర్, సైడ్ లోయర్ బెర్తులేవీ ఉండవు. 2 బెర్తులుండే కంపార్ట్‌మెంట్‌ను కూప్ అని, 4 బెర్తులుండే దాన్ని క్యాబిన్‌గా పేర్కొంటారు. కంపార్టమెంట్‌కు లాక్ వేసుకోవచ్చు. ఒక్కో బోగీలో మొత్తం 18-24 బెర్తులు మాత్రమే ఉంటాయి. టికెట్ ఖరీదు ఇంచుమించు విమానం ధరకు సమానంగా ఉంటుంది. ఈ కోచ్‌లను హెచ్1 హెచ్ 2 అని పేర్కొంటారు.

సెకండ్ ఏసీ

దీన్నే సెకండ్ ఏసీ లేదా టు-టైర్ ఏసీగా పిలుస్తారు. ఈ తరహా కోచ్‌లలో 45-54 సీట్లు ఉంటాయి. ఒక్కో కంపార్ట్‌మెంట్‌లో ఆరు సీట్లు ఉంటాయి. మిడిల్ బెర్తులు ఉండవు. ఈ తరహా కోచ్‌లు ఏ అక్షరంతో సూచిస్తారు. కోచ్ పొజిషన్ ఇచ్చేటప్పుడు ఎ1, ఎ2 అని పేర్కొంటారు. టికెట్ జారీ చేసేటప్పుడు ఉదాహరణకు హెచ్2 26 అని ముద్రిస్తారు.

థర్డ్ ఏసీ

భారతీయ రైల్వేలో మధ్యతరగతికి అందుబాటులో ఉండే ఏసీ క్లాస్ ఇది. స్లీపర్ క్లాసులో ప్రయాణించలేని వారు ఎక్కువగా ఈ తరగతిని ఎంచుకుంటారు. ఒక్కో కోచ్‌లో 64-72 బెర్తులు ఉంటాయి. ఈ కోచ్‌లపై బి అనే అక్షరంతో సూచిస్తారు.

థర్డ్ ఎకానమీ

ఇటీవల కాలంలో కొన్ని రైళ్లలో ఈ తరగతి దర్శనమిస్తుంటింది. థర్డ్ ఏసీ కంటే టికెట్ ధర తక్కువగా ఉంటుంది. కాకపోతే ఈ తరహా కోచ్‌లలో 72-81 బెర్తులు ఉంటాయి. థర్డ్ ఏసీతో పోల్చినప్పుడు సైడ్ మిడిల్ బెర్తు అదనం. గరీబ్‌రథ్ వంటి రైళ్లలో ఈ తరహా కోచ్‌లు ఉంటాయి. ఈ కోచ్‌లను ఎంతో సూచిస్తారు.

స్లీపర్ క్లాస్

స్లీపర్ కోచ్‌ల గురించి చాలా మందికి సుపరిచితమే. తక్కువ ఖర్చుతో దూర ప్రయాణం చేసే వారు ఈ తరగతిని ఎంచుకుంటూ ఉంటారు. ఇందులో 72-81 బెర్తులు ఉంటాయి. ఒక్కో కంపార్ట్‌మెంట్‌లో 8 బెర్తులు ఉంటాయి. ఈ కోచ్‌లను ఎస్ అక్షరంతో సూచిస్తారు. కొన్నిసార్లు ఆ రైలుకు అదనపు బోగీలను ఏర్పాటు చేసినవుడు ఎస్‌ఈ పేరుతో నంబరింగ్ ఇస్తారు.

ఎగ్జిక్యూటివ్ క్లాస్

విమానాల్లోని బిజినెస్ క్లాసును ఇది పోలి ఉంటుంది. ఏసీలో కూడిన సీటింగ్ ఉంటుంది. స్లీపర్ బెర్తులు ఉండవు. వందేభారత్ రైళ్లలో కోచ్‌లు అందుబాటులోకి రావడంతో పీటి గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. ఈ కోచ్‌లను ఈ అక్షరంతో సూచిస్తారు.

ఎగ్జిక్యూటివ్ అనుభూతి క్లాస్

శతాబ్ది వంటి రైళ్లలో ఎగ్జిక్యూటివ్ అనుభూతి క్లాసులు కనిపిస్తాయి. టికెట్ బుక్ చేసేటప్పుడు ఈఏ పేరుతో ఈ కోచ్‌లు ఉంటాయి. ఏసీతో కూడిన 56 సీట్లు ఉంటాయి. సినిమాలు, మ్యూజిక్ ఆనందించేందుకు ఎల్‌సీడీ స్క్రీన్లు ఉంటాయి. హెడ్‌ఫోన్లు ఇస్తారు. ఆటోమేటిక్ డోర్లు ఏర్పాటు ఉంటుంది. ఈ కోచ్‌లకు ఇ అక్షరంతో సూచిస్తారు.

ఏసీ చైర్ కార్

ఒకవైపు మూడు వరసలు, మరో వైపు రెండు వరుసలతో కూడిన చైర్లు ఉంటాయి. పగటి పూట ప్రయాణించే రైళ్లలో ఈ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం వందే భారత్‌లో ఉన్న కోచ్‌లు ఇవే. ఈ కోచ్‌లను సి అక్షరంతో సూచిస్తారు.

విస్టాడోమ్

పర్యాటక ప్రాంతాలకు నడిపే రైళ్లలో విస్టాడోమ్ కోచ్‌లను రైల్వే శాఖ నడుపుతోంది. ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి ఈ కోచ్‌లలో అద్దాలతో కూడిన ఏర్పాటు ఉంటుంది. ఇందులో నాన్ ఏసీ కోచ్‌లను డివి అని, ఏసీ కోచ్‌లను ఈవీగా పేర్కొంటారు.

ఇవి ఉన్నాయి..

పైన పేర్కొన్న తరగతులతో పాటు సెకండ్ సిట్టింగ్ క్లాసులు కూడా కొన్ని రైళ్లలో ఉంటాయి. వీటిల్లో కూర్చొని ప్రయాణం చేయాల్సి ఉంటుంది. వీటికే టికెట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఇవి కాకుండా అన్ రిజర్వుడు కోచ్‌లు (యుఆర్) ఉంటాయి. వీటినే సెకండ్ క్లాస్ అని కూడా పేర్కొంటారు. వీటికి ముందుస్తు రిజర్వేషన్ అంటూ ఏమీ ఉండదు.

పోలీసులకు చిక్కిన దర్జాదొంగ

గాంధీనగర్: గుజరాత్ పోలీసులు ఇటీవల ఓ చోరీ కేసులో రోహిత్ కానుభాయ్ సోలంకి అనే దొంగను అరెస్టు చేశారు. విచారణలో భాగంగా వెల్లడైన విషయాలు వారిని విస్మయానికి గురిచేశాయి. రోహిత్‌ను వివిధ రాష్ట్రాల్లో జరిగిన 19 దొంగతనాల్లో నిందితుడిగా గుర్తించారు. ఇందులో తెలంగాణాలో రెండు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు చోరీ కేసులు కూడా ఉన్నాయి. ముంబయిలో నిందితుడికి కోటి రూపాయలకు పైగా విలువచేసే ఫ్లాటు, ఆడీ కారు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇతరు విమానాల్లో వివిధ రాష్ట్రాలకు తిరుగుతూ, అక్కడున్న విలాసవంతమైన హోటళ్లలో బస చేస్తూనని తెలిపారు. పగటిపూట ఆయా ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి రాత్రిళ్లు దొంగతనాలకు పాల్పడుతుంటారన్నారు. ముంబయిలోని డ్యాన్స్ బార్‌లు, నైట్‌క్లబ్‌లకు అలవాటుపడిన రోహిత్ డ్రగ్స్ తీసుకుంటాడని చెప్పారు. అంతేకాదు.. ఓ ముస్లిం మహిళను పెళ్లి చేసుకునేందుకు తన పేరు అర్హన్‌గా మార్చుకున్నాడు. ఇంత దర్జాగా చోరీలకు పాల్పడుతూ వచ్చిన రోహిత్ ఓ ఇంట్లో రూ.లక్ష చోరీ చేసిన కేసులో గుజరాత్ పోలీసులకు చిక్కాడు.

మణికొండ డ్రగ్స్ కేసులో పట్టుబడిన ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు

హైదరాబాద్: మణికొండలోని కేఫ్ పబ్‌లో టీజీ న్యాబ్ అధికారులు, రాయదుర్గం ఎస్‌వోటీ పోలీసులు సోదాలు నిర్వహించి 55 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినిత్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కేఫ్ పబ్‌లో పట్టుబడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తే డీజే నిర్వాహకుడు ఆయూబ్‌తో పాటు మరో 24 మంది డ్రగ్స్, గంజాయి తీసుకున్నట్లు తేలిందన్నారు. మత్తు పదార్థాలు తీసుకున్నవారిలో ఎక్కువ మంది విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు ఉన్నారని వివరించారు.

"పబ్‌లో ఎలక్ట్రానిక్ మ్యూజిక్ పార్టీ ఏర్పాటు చేసి డ్రగ్స్ సేకరించినట్లు గుర్తించాం. 25 మంది పైనా ఎన్‌డీపీఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశాం. బయట డ్రగ్స్ తీసుకొనే పబ్‌లోకి వచ్చారని విచారణలో తేలింది. సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ మ్యూజిక్ పార్టీ ఏర్పాటు చేశామని ప్రచారం చేశారు. పక్క సమాచారం రావడంతో తెలంగాణ నార్కోటిక్, సైబరాబాద్, ఎస్వోటీ, రాయదుర్గం పోలీసులు సోదాలు నిర్వహించారు. మాదక ద్రవ్యాలను ప్రోత్సహించినందుకు కేఫ్ పబ్‌కు సీజ్ చేశాం. ఈ కేసులో పబ్ మేనేజర్ శేఖర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాం. ఐటీ సంస్థలు వారి సిబ్బందికి డ్రగ్స్ తీసుకోవద్దని అవగాహన కల్పించాలి. త్వరలో మిగిలిన పబ్‌లలో కూడా సోదాలు చేస్తాం. గతంలో కూడా ఈ పబ్‌లో ఇలాంటి తరహా పార్టీలు జరిగాయనే అనుమానాలు ఉన్నాయి. పబ్ యజమానులు నలుగురు పరారీలో ఉన్నారు. వారిని కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తే మరింత సమాచారం వస్తుంది" అని డీసీపీ తెలిపారు.

మందలించారని టీచర్‌నే పొడిచి చంపిన విద్యార్థి

గువాహటి: విద్యాబుద్ధులు నేర్పిన గురువునే కడతేర్చాడు ఓ విద్యార్థి. మార్కులు తక్కువొస్తున్నాయని మందలించినందుకే ఈ దారుణానికి ఒడిగట్టాడు. పోలీసుల వివరాల ప్రకారం.. అస్సాంలోని శివసాగర్ జిల్లాలో శనివారం ఈ ఘటన జరిగింది. 11వ తరగతికి చెందిన ఓ విద్యార్థి కత్తితో తన కెమిస్ట్రీ ఉపాధ్యాయుడు రాజేశ్ బరువాను పొడవడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు.

కెమిస్ట్రీ బోధించటంలో పాటు రాజేశ్ స్కూల్ నిర్వహణ బాధ్యతలు కూడా చూస్తుండేవారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థికి తక్కువ మార్కులు రావటంతో రాజేశ్ అతన్ని మందలించాడు. తల్లిదండ్రులను తీసుకురమ్మని ఇంటికి పంపాడు. కొంత సమయం తర్వాత ఆ విద్యార్థి మామూలు దుస్తుల్లో కాస్ట్రేకు తిరిగొచ్చాడు. గమనించిన ఉపాధ్యాయుడు వెంటనే ఇంటికి వెళ్లమని ఆదేశించాడు. దీంతో కోపోద్రిక్తుడైన విద్యార్థి.. అప్పటికే తన వద్ద ఉన్న కత్తితో రాజేశ్‌ను పలుమార్లు పొడిచాడు. తీవ్ర రక్తస్రావమై ఆయన నెలకొరిగి విలవిల్లాడాడు. తోటి విద్యార్థుల సమాచారంతో అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యం అయిన్ వెంటనే ఆస్పత్రికి తరలించింది. కానీ, అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు.

ప్రమాదకరమైన గెడ్డ ప్రాంతంలో జరిగితే ఎవరిది బాధ్యత



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మద్దిలపాలెం మంగాపురం కాలనీ 22 వ వార్డులో స్థానిక ప్రజలకు ప్రమాదాలను కలిగిస్తున్న ఫిలా వ్యవస్థలో ఉన్న గెడ్డ. ఈ గడ్డ పక్కనున్న రహదారిలో ప్రతిరోజు చాలామంది విద్యార్థులు ముసలి వాళ్లు పాదచారులు వాహనదారులు ఈ మార్గాన్ని వినియోగిస్తుంటారు అందువలన ఈ ప్రమాదకరమైన ఫిలా వ్యవస్థలో ఉన్న గడ్డ రక్షణ గోడని నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ ని సచివాలయం ప్లానింగ్ సిబ్బందిని మరియు జీవీఎంసీ అధికారులను స్థానిక ప్రజలు వారి యొక్క విన్నపాన్ని అందించిన ఫలితం శూన్యంగా మిగిలింది ఈ గెడ్డ రక్షణ గోడని వెంటనే నిర్మించాలని జీవీఎంసీ కమిషనర్ మరియు ఉన్నత అధికారులను స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

11న జాబ్‌మేళా

విజయనగరం: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే చర్యల్లో భాగంగా, వివిధ ప్రయివేటు కంపెనీల్లో మొత్తం 270 ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 11న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూసివ్ లిమిటెడ్‌లో భారత్ మని ఆఫీసర్, భారత్ మని స్టార్ (100),పెట్రో ల్యాబ్స్ లిమిటెడ్‌లోని క్యూసి, క్యూసి ప్రొడక్షన్, మెయింటనెన్స్‌లో (170) ఉద్యోగాల భర్తీ జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు విజయనగరం, విశాఖపట్నం, బొబ్బిలి, పార్వతీపురం, రాజాం, హైదరాబాద్, తదితర ప్రాంతాల్లో ఆయా పోస్టుల బట్టి పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లను ముందుగా ఎంప్లాయిమెంట్.ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకొని, ఈనెల 11న తేదీ ఉదయం 10 గంటలకు విజయనగరం బాలాజినగర్‌లోని క్రైజెతన్య డిగ్రీ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకి, సంబంధిత సర్టిఫికేట్ ఒరిజనల్స్, జెరాక్స్ కాపీలు, రెండు పాస్ ఫొటోలతో హాజరు కావాలని కోరారు ఇతర వివరాల కోసం 8919179415నంబరుకు సంప్రదించాలని ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ అరుణ సూచించారు.

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వందలాది మంది వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో దివంగత నేత వైయస్ రాజేశ్వరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా వైసిపి శ్రేణులు సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని ఘనంగా ఆ మహనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా నిరాశ్రయుల వసతి గృహంలో పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మాజీ శాసనసభ్యులు నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తలకు, నాయకులకు ఏ కష్టం వచ్చిన, ఏ ఇబ్బంది వచ్చినా తాను ఎప్పుడూ అండగా ఉంటానని, మీతోటే ఉంటానని, మీ మధ్యనే ఉంటానని దివంగత వైయస్ఆర్ జయంతి వేడుకల సాక్షిగా పూర్తిస్థాయి భరోసానిస్తూ వైసిపి శ్రేణులలో ఉత్సాహాన్ని నింపిన స్థానిక మాజీ శాసనసభ్యులు జోగారావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ఉమ్మడి రాష్ట్ర తీవ్రంగా ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని నేడు పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల వైయస్సార్ విగ్రహం వద్ద స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారధ్యంలో నియోజకవర్గం మూడు మండలాలు పురపాలక సంఘం నుంచి భారీ సంఖ్యలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొని దివంగత నేతకు ఘనంగా నివాళులర్పించడం జరిగినది. నివాళులర్పించే కార్యక్రమంలో భాగంగా మాజీ శాసనసభ్యులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అంతా పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తూ ఆయన సేవలను గుర్తు చేసుకోవడం జరిగినది.అనంతరం వైయస్సార్ విగ్రహం ప్రాంగణంలో మాజీ శాసనసభ్యులు జోగారావు వందలదిమంది పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని వైయస్సార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడిన అనంతరం మాజీ శాసనసభ్యులు జోగారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాదీపంగా నిలిచి సంక్షేమ పాలనకు నాంది పలికిన మహానేత అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కొరకు ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో పుట్టుక వచ్చిన వైసీపీ కాంగ్రెస్ పార్టీ గత ఐదేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గొప్ప సుపరిపాలన అందించడమే కాకుండా తండ్రి రెండు అడుగులు వేస్తే ఆయన తనయుడు వైఎస్ జగన్ నాలుగు అడుగులు ముందుకు వేసి పేదల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి జీవనస్థితిగతులను మెరుగుపరచడంలో ఎంతగానో కృషి చేశారనడంలో అతిశక్తి లేదని మాజీ ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులంటే ప్రాణమిచ్చే రైతుల పక్షపాతి మన వైయస్సార్ అని అలాంటి ఆయన పుట్టినరోజు నాడు రాష్ట్ర రైతు దినోత్సవం గా ఐదేళ్ల కాలంగా నిర్వహించుకుంటూ రైతుల పక్షాన నిలిచి రైతు ప్రభుత్వంగా గత జగనన్న ప్రభుత్వం నిలిచింది అని తెలిపారు.మళ్లీ వైయస్సార్ కాలంనాటి స్వర్ణయుగం రావాలన్నా, మన ప్రియతమ నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రజలకు అందించిన గొప్ప సంక్షేమ పాలన మళ్ళీ రావాలన్నా వైసిపి కార్యకర్తలు అందరూ కూడా నడలని దీక్షతో ముందుకు సాగి పార్టీని మరింత బలోపేతం చేసుకుంటూ మళ్లీ భవిష్యత్తులో వైఎస్ జగన్ గారిని గెలిపించుకుని మన పేదల ప్రభుత్వం తెచ్చుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని తెలియజేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన మీకు ఎవరికి ఏ కష్టం వచ్చినా, ఏ ఇబ్బంది వచ్చినా రాష్ట్రంలో వైయస్ జగన్ గారు ఎలాగైతే కార్యకర్తలకు అండగా నిలబడరు జరుగుతుందో అలానే తాను కూడా మీకు అండగా ఉంటానని, మీతోటే ఉంటానని, మీ మధ్యనే ఉంటానని భరోసానిస్తూ కార్యకర్తలు, నాయకులకు దివంగత వైఎస్ఆర్ జయంతి వేడుకల సాక్షిగా పూర్తిస్థాయి భరోసాను ఇవ్వడం జరిగినది. పార్టీ శ్రేణులలో కలిసి పార్వతీపురం పైతు బజార్ ఎదురుగా గల నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులకు, వికలాంగులకు, అనాథల కోరకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు నాయకులతో కలిసి పాల్గొని స్వయంగా భోజనాలు వడ్డించడమే కాకుండా వృద్ధులను కలిసి వారి కష్టసుఖాలు తెలుసుకొని వారికి తాము ఎప్పుడు అండగా ఉంటామని భరోసానిస్తూ ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని తెలుపుతూ నిరాశ్రయులకు కొండంత భరోసాను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీపీలు మజ్జి శోభారాణి, గుడివాడ నాగమణి, బలగ రమణమ్మ శ్రీరాములు నాయుడు, జడ్పిటిసిలు బలగ రేవతమ్మ, మామిడి బాబ్జి, అలజంగి రవికుమార్, మున్సిపల్ వైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ వైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, మూడు మండలాలు, పురపాలక సంఘం పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, పాలవలస మురళీకృష్ణ, వైస్ ఎంపీపీలు వెలిది సాయిరం, బి రవికుమార్, టీ సూర్యనారాయణ, సిద్ద జగన్నాధం, వైసిపి సీనియర్ నాయకులు పాల సత్యన్నారాయణ, పాల ఈశ్వర నారాయణ, పాలూరు నారాయణరావు, బలగ నాగేశ్వరరావు, యాళ్ల ప్రతాప్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మూడు మండలాలు పురపాలక సంఘం జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, మాజీ స్టేట్ డైరక్టర్లు, ఏఎంసీ డైరక్టర్లు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు త్రైమాధిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ శ్రద్ధతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. సోమవారం ప్రజా ర్యాదులు పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రద్ధ, అంకిత భావంతో పనిచేసి జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అయన స్పష్టం చేశారు. పనిచేద్దాం - లక్ష్యాలు సాధిద్దాం అన్నారు. ప్రాథమిక రంగాలు, ఇంజనీరింగ్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని అయన సూచించారు. జిల్లాలో మలేరియా వంటి వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎటువంటి బాధాకర సంఘటనలు జరగకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని పనులు చేపట్టాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పదిహేను రోజుల పాటు పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా అంటు వ్యాధులపై అవగాహన కల్పించడం, సంబంధిత కరపత్రాలను పంపిణీ చేయడం వంటి చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా అధికారిని ఆదేశించారు. వసతి గృహాలు, విద్యా సంస్థలు పరిశుభ్రంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. చిన్నారుల్లో ప్రవర్తన పరంగా, సామాజిక పరంగా, ఆలోచన పరంగా మార్పులు తీసుకురావడానికి చర్యలు దోహదం చేయాలని ఆయన సూచించారు. దేశుల శుభ్రతపై సరైన శిక్షణ ఉండాలని, ప్రతి రోజూ ఆచరించాలని ఆయన చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం క్రింద ఆహారం తీసుకున్న తర్వాత అచ్చటనే మిగిలిన అన్నం పారవేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వసతి గృహాల్లో సైతం పడుకునే గది లోనే తినడం, అచ్చటనే ఆహార పదార్థాలను వడలడం, శుభ్రత లేకపోవడం, బయట అన్నం పారబోయడం గమనించడం జరిగిందని ఆయన చెప్పారు. ఇటువంటి అంశాలను తీవ్రంగా పరిగణించి జిల్లా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వసతి గృహాల్లో ఉన్న పిల్లల్లో మన పిల్లలు చూడాలని తద్వారా పరిశుభ్రంగా అవగాహన కలుగుతుందని ఆయన అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా అధికారి ఎం రుక్మాంగదయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి ఎం.డి.గయాజుద్దిన్, జిల్లా విని సంక్షేమ సాధికారత అధికారి ఎస్.కృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధికారి కె. రామ కృష్ణా రావు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి ఎం జేమ్స్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారి జె శాంతీశ్వర రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి.మంజుల వీణ, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ శివ ప్రసాద్, జిల్లా మలేరియా అధికారి డా టి జగన్మోహన రావు, జిల్లా విపత్తుల స్పందన అధికారి కె. శ్రీనుబాబు, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

పని చేయాలి... లక్ష్యాలు సాధించాలి

ఏయూలో సామాజిక శాస్త్రాలపై వివక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ గారు ప్రొఫెసర్ శశిభూషణ్ రావు గారిని మాకు ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ డిసిప్లైంట్లో ఇంచుమించు 5000 మంది విద్యార్థులు జాయిన్ అవుతున్నారని అదే రకంగా రెండు లక్షల 50 వేల రూపాయలు ఫీజు రూపేన వసూలు చేస్తున్నామని మాకు ఫ్యాకల్టీ అవసరము చాలా ఎక్కువగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఒక్క ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి సుమారుగా 57 కోట్ల రూపాయలు సంవత్సరానికి అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సభ్యులకు తెలియజేసినారు. మాజీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి సామాజిక శాస్త్రాలలో 28 సబ్జెక్టులను క్లోజ్ చేసి సామాజిక శాస్త్రాలపై వివక్ష చూపించినారు అని డాక్టర్ ఎం సురేష్ మీనన్ ఈ సందర్భంగా తెలియజేసినారు . ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజలలో డిమాండ్ ఉన్న సబ్జెక్టులను కూడా క్లోజ్ చేయటం వివక్షతకు ఒక నిదర్శనం . ఎయిడెడ్ ప్యాకల్టీ అశ్వస్థాంట్ ప్రొఫెసర్, ప్రాక్టీస్ ఏ ప్రొఫెసర్ వెనక్కు పంపాలని అదే రకంగా గెస్ట్ ప్యాకల్టీ లకు తిరిగి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీనన్ డాక్టర్ శ్రీను డాక్టర్ దాస్ డాక్టర్ భాను త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రిషికేశ్‌లో ఉప్పొంగుతున్న గంగ

రిషికేశ్: ఉత్తరాఖండ్‌లో పర్వాలు కుండపోతగా కురుస్తున్నాయి. భారీగా వరద నీరు వచ్చి చేరడంతో గంగా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నీటిమట్టం రిషికేశ్‌లోని త్రివేణి ఘాట్, గంగా హరతి ప్రాంతాల్లో ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో రాత్రివేళల్లో ఘాట్‌ల వద్దకు పర్యాటకులెవరూ వెళ్లొద్దని రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన దళం హెచ్చరికలు జారీ చేసింది. ఉన్నతాధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు ఎస్సీ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

మరోవైపు మరో మూడు రోజుల పాటు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. ప్రధానంగా కుమావ్, చమోలి, రుద్రప్రయాగ, పౌడీ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. మరోవైపు దెహ్రాదూన్, తెహ్రీ, హరిద్వార్, ఉత్తరకాశి ప్రాంతాల్లోనూ భారీ వర్ష సూచనలున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరింది. మరోవైపు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి శనివారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

ఘనంగా వైయస్సార్ 75వ జయంతి వేడుకలు

ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

యలమంచలి, (విశాఖ సమాచారమ్): మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ డిసిసిబి వైర్మన్ యు. సుకుమార్ వర్మ (రేజు) మరియు మండల నాయకులు, మున్సిపాలిటీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా సుకుమార్ వర్మ (రేజు) మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మరణించినా ఆయన ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ఇప్పటికీ కూడా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. అనంతరం 200 మంది మహిళలకు ఆయన చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొడెపు గోవింద, మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, ఎ. గుప్త, పి .త్రినాథ్, అశోక్, శేఖర్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజశేఖర్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాఖ రైల్వే జోన్ పనులు వెంటనే ప్రారంభించాలని సిపిఎం డిమాండ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ రైల్వే జోన్ ప్రస్తావనే ఇటీవల లేకపోవడం విచారకరం. గత ఐదు సంవత్సరాల నుండి విశాఖకు రైల్వే జోన్ కేటాయించామని కేంద్రప్రభుత్వం పదే పదే ప్రకటనలు చేసింది. కాని పనులు మాత్రం అంగుళం కూడా ప్రారంభం కాలేదు. ఓఎస్‌డిని నియమించారు. కాని అసలు రైల్వే జోన్ పనులు చేయించే జనరల్ మేనేజర్‌ని నేటికీ నియమించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించలేదని బిజెపి నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం ఆరిలోవ వద్ద స్థలం కేటాయించామని వైఎస్ఆర్ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించారు. కొత్తప్రభుత్వాలు ఏర్పడిన తరువాత ఎందుకు నోరు మెదపడం లేదు? విశాఖ రైల్వే జోన్ మొదటి డిపిఆర్‌లోని విశాఖ రైల్వే స్టేషన్ చుట్టూ రైల్వే జోన్‌కు కావాల్సిన సుమారు 25ఎకరాల భూములున్నాయని స్పష్టం చేసారు. విశాఖనగరం నడిబొడ్డున ఉన్న రైల్వే స్థలాలను అమ్ముకోవాలనే దురుద్దేశంతోనే బిజెపి నాయకులు ఆరిలోవలోనే రైల్వే జోన్ పెట్టాలని వాదన చేస్తున్నారు. బిజెపి నాయకుల ఈ వాదనను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళి ప్రధానమంత్రిని కలిసినప్పుడు చర్చించిన రాష్ట్ర సమస్యల్లో విశాఖ స్టీల్‌ప్లాంట్, విశాఖ రైల్వేజోన్‌లకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నాం.

దేశంలో రైల్వే జోన్లు ఉన్నచోటే రైల్వే డివిజన్ కార్యాలయాలు కూడా ఉన్నాయి. కాని రైల్వే మంత్రిత్వశాఖ విశాఖ రైల్వే డివిజన్‌ను విజయవాడకు తరలించే ప్రతిపాదనను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. డివిజన్ పరిధిలో ఉండవలసిన ఎలక్ట్రికల్, డీజిల్, కోచ్ కాంప్లెక్స్‌లన్నీ విశాఖలోనే ఉన్నాయి. ఉన్నతాధికారుల డివిజన్ కార్యాలయాన్ని తరలించడం ద్వారా వారు విజయవాడ నుండి తరుచుగా రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. విశాఖ రైల్వే డివిజన్‌ను విశాఖలోనే ఉంచాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. విశాఖలో పనిచేస్తున్న సుమారు ఐదువేల మంది పైగా రైల్వే అధికారులు, కార్మికులను కావాలని రైల్వేశాఖ ఇబ్బందులకు గురిచేయవద్దని కోరుతున్నాము.

విశాఖ కేంద్రం రోడ్డు, రైల్వే, విమాన కూడలిగా ఉంది. అందువలనే సముద్రతీరాన ఉన్న విశాఖపట్నం రాష్ట్రంలో అన్ని నగరాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతున్నది. రైల్వే కూడలిగా ఉన్నా జోన్ కార్యాలయం లేనందున విశాఖలోని ప్రధాన పరిశ్రమల్కైన విశాఖ స్టీల్, విశాఖపోర్టు, బెల్ లాంటి పరిశ్రమలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్రతిరోజూ రావాల్సిన కనీసం 8 రేక్‌లు బదులు కేవలం ఇటీవల రెండు రేక్‌లు మాత్రమే వస్తున్నాయి. రైల్వేలో నిర్ణయాలు చేసే అధికారం జోనల్ అధికారులకే ఉంది. అందువల్ల విశాఖలోని పరిశ్రమలన్నీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తక్షణమే రైల్వే జోన్ పనులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వ రైల్వేశాఖను సిపిఎం డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై రైల్వేజోన్ పనులు ప్రారంభించడానికి కేంద్రప్రభుత్వాన్ని వత్తిడిచేయాలని కోరుతున్నాం.

ఇసుక రీచ్ ను పరిశీలించిన ఎంపి సీఎం రమేష్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల్లో సీఎం చంద్రబాబు ప్రజలకు ఉచిత ఇసుక సరఫరా చేస్తానన్న హామీ మంగళవారం నుండి అమలవుతున్న సందర్భంగా నక్కపల్లి ప్రాంతంలో ఉన్న ఇసుక రీచ్ ను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ఎంపి సీఎం రమేష్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జగన్మోహనరెడ్డి ప్రభుత్వ ఇసుకతో వ్యాపారం చేసిందని విమర్శించారు. సామాన్యమానవునికి ఇసుకను అందని ద్రాక్షలా చేసి,గత నాయకులు కోట్లాది రూపాయలు సంపాదించారని ఆరోపించారు.

కానీ..కూటమి ప్రభత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మంగళవారం నుండి ప్రజలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టడం శుభపరిణామమని అన్నారు.తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని...దానికి ఉచిత ఇసుక సరఫరాయే ఉదాహరణ అని రమేష్ పేర్కొన్నారు.

జిల్లాలో నూతన ఇసుక విధానం అమల్లోకి రానుందని సీఎం రమేష్ చెప్పారు.స్టాక్ పాయింట్ల వద్ద నిల్వ ఉంచిన ఇసుకను అంచనా వేసి రెవెన్యూ సిబ్బందికి అప్పగించాలని సాంకేతిక సిబ్బందిని ఆదేశించారు.ఆధార్ కార్డు అనుసంధానంగా రోజుకి ఒకరికి 20 మెట్రిక్ టన్నుల ఇసుకను ఇస్తారన్నారు.ఎవరు మ్మొదటిగా వస్తే వారికి ముందుగా కేటాయించే పద్ధతిలో ఇసుక సరఫరా చేస్తారన్నారు.కనుక ఈ మంచి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రమేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్,సురేంద్ర మోహన్,పరుచూరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన భరత్‌కుమార్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పేద ప్రజల సంక్షేమ కోసం అహర్నిశల కృషిచేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో రింగ్ రోడ్డు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వైద్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైయస్సార్ అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు అనంతరం జన్మదిన కేక్ కట్ చేశారు. అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, రొట్టెలు భరత్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేసి పలుచోట్ల పేదవారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి సత్యవతి, దంతులూరి దిలీప్ కుమార్ కార్పొరేటర్లు మందపాటి సునీత,కొణతాల నీలిమ భాస్కర్,పీలా సౌజన్య రాంబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, బొడ్డేడ శివ, మునూరు శ్రీను, మలసాల కిషోర్,ఎంపీపీ గొర్లు సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్, సూరిశెట్టి రమణ అప్పారావు, కొణతాల మురళీకృష్ణ, ఆళ్ల నాగేశ్వరరావు దాడి నారాయణరావు కోరుకొండ రాఘవ, కేయం నాయుడు ఉగ్గిన అప్పారావు సురేష్ కొండూరు రవి, గైపురి రాజు, ఏ.వి. రత్నకుమారి, గుప్తా, జ్ఞానదీప్, కుండల రామకృష్ణ, మరిపల్లి శోభ పద్మ, లక్ష్మి , కోన ఉమా దాడి రవికుమార్, హైమా, శరగడం నాయుడు, కళ్యాణ్, పీలా శ్యామ్, పెంటకోడు శ్రీను, వెలుగుల కృష్ణ చైతన్య అఖిల్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బైపాస్ రోడ్డు చిన్న నాలుగు రోడ్లు జంక్షన్ల వద్దనున్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు భరత్ కుమార్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

విత్తన బంతులతో హరిత విశాఖ సాధ్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విత్తన బంతులతో హరిత విశాఖ సాధ్యం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. ఎంవిపి కాలనీలోని ఎస్ వి వి పి డిగ్రీ కాలేజీలో సోమవారం మొక్కలు నాటి, విత్తనబంధులు తయారు చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. మనం ఆహారంగా తీసుకునే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు తయారుచేసి వాటిని కొండల మీద మైదాన ప్రాంతాలలోనూ సముద్ర తీరంలోను వేయాలని కోరారు. విత్తన బంతులతోనే ఎకొ వైజాగ్ సాధ్యమన్నారు. ప్రతి విద్యార్థి కనీసం 1000 విత్తనబంతులు తయారుచేసి అవి మొక్కలు వచ్చేలా చేసి వాటిని పెంచాలన్నారు. ఎవరు చెట్లు నరకకుండా చూడాలని, పెరిగిన ప్రతి చెట్టు ఒక టన్నుకు పైగా ఆక్సిజన్ ఇస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలన్నారు. తమ విద్యార్థులంతా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నారని వివరించారు. ప్రకృతి వనరులన్నీ కాపాడుకుంటూ మనుషులంతా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయకపోతే చాలా ప్రమాదం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వరల్డ్ వైడ్ లైఫ్ ఫండ్ ప్రతినిధి హాని, యాక్షన్ ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ కృష్ణకుమారి, గ్రీన్ క్లైమేట్ టీం వాలంటీర్లు రవితేజ రాజేశ్వరి, జివిఎంసి ఎస్ ఆర్ యు ప్రతినిధి మంగ రాజు, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ ఉషా కుమారి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రాణీ ప్రియాంక, అప్పారావు, పలువురు విద్యార్థులు మాట్లాడారు,

అధికారుల అండదండలతో గ్రావెల్ మాఫియా

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి పంచాయితీ సర్వేనెంబర్ 116 లో యదేచ్ఛగా జరుగుతున్న అధికారుల అండదండలతో గ్రావెల్ మాఫియా అక్రమ తవ్వకాలకు ఎదురులేకుండా పోయింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత కొంతకాలం గ్రావెల్ త్రవ్వకాలకు ఎటువంటి బిల్లులు ఇవ్వలేదు, కొత్తగా రెండు రోజుల క్రితం అనుమతులు ఇచ్చినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా తాడిలో ఇష్టానుసారంగా ప్రతిరోజు పగలు రాత్రి తేడా లేకుండా గ్రావెల్ తవ్వకాలు జరుపుతూ కొండలను పిండి చేస్తున్నారు. పెద్ద పెద్ద జెసిబిలతో 116 లో పరిమితికి మించి తవ్వకాలు జరిపి గ్రామం గుండా ఫార్మా సిటీలోని పరిశ్రమలకు ఈ గ్రావెల్ తరలించి కోట్లు సంపాదిస్తున్నారు. ఈ అక్రమ మైనింగ్ కు అధికారులు అండదండలు మెండుగా ఉన్నాయని ఆరోపణలు వెళ్ళు వెతుతున్నాయి. అదేవిధంగా ప్రతిరోజు గస్తీలు చాలా పకడ్బందీగా కాస్తున్నామంటూ ప్రచారం చేసే పోలీసు అధికారులు ఫిర్యాదులు అందినా వారికి వత్తాసు పలకడం పై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రతిరోజు గ్రామం గుండా పగలు రాత్రి తేడా లేకుండా వందలాది లారీలు విపరీతమైన శబ్దాలతో ప్రయాణం చేస్తూ గ్రామస్తులను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. ఒక పక్క ఫార్మా కాలుష్యం మరోపక్క కొండలు తవ్వకాల ద్వారా వచ్చే శబ్దాలతో తాడి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికార పార్టీని అడ్డం పెట్టుకొని వారి ఇష్టం వచ్చినట్లు గ్రావెల్ ను తవ్వి కోట్లు సంపాదిస్తూ, అధికారులకు ముడుపులు చెల్లిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ ప్రభుత్వంలో ఉండి నాయకులుగా చలామని అయి మళ్ళీ ప్రభుత్వం మారిన వెంటనే ఈ పార్టీలో చేరి అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్ల విలువైన గ్రావెల్ ని అమ్ముకుంటున్న ఇటువంటి నాయకులు వలన స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేకు చెడ్డ పేరు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. చోటా అధికార పార్టీ నాయకుల అండదండలతో స్థానిక శాసనసభ్యుడి పేరు చెప్పుకొని వారి ఇష్టానుసారంగా గ్రావెల్ తరలిస్తున్నారు. అధికారులు లంచాల కక్కుర్తి వలన కోట్ల విలువైన గ్రావెల్ ఈ రకంగా తరలిపోవడంపై ఇక్కడ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై స్పందనలో ఫిర్యాదు చేస్తున్నట్లు ప్రజలు తెలిపారు.

అరకువేలిలో ఘనంగా డా॥ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): సోమవారం ఏపిసిసి వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు అరకు వేలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని లిఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఆదివాసి రాష్ట్ర చైర్పర్సన్ శ్రీమతి పాచిపెంట శాంత కుమారి.!లి ఆధ్వర్యంలో నిర్వహించారు.

తొలుత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదవారికి వస్త్రాలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీమతి పాచిపెంట శాంత కుమారి. మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, పేదవారి జీవితాల్లో వెలుగులు నింపారని, రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేశారని ఆమె చెప్పారు. ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలబడ్డారని. ఉచిత ఆరోగ్యశ్రీ, 108,104,ఉచిత విద్యుత్, ఫీజు రిమెంబర్స్ తో అనేక సంక్షేమం అంటేనే రాజశేఖర్ రెడ్డి, పేదవారికి అండగా నిలబడ్డారని. పాదయాత్ర చేసి ఆనాడు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించారని అన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ను అధికారంలో తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారని. రాజశేఖర్ రెడ్డి వారసురాలు వైయస్ షర్మిల రెడ్డి వారి ఆశయాన్ని నెరవేర్చడానికి దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని అయితే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రజలకు మేలు జరుగుతుందని, వైయస్సార్ ఆశయాన్ని నెరవేర్చి తద్వారా ఆయనకు ఘన నివాళి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారని. 2029న షర్మిల రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అవ్వాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు చిట్టనాయి బలబద్దర్ నందిబడి రాజేష్ వారితో ఇంకొంతమంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని పార్టీలో చేరడం జరిగింది

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు , శెట్టి భగత్ రామ్, కిల్లో జగన్నాథం గొల్లోరి పద్మ, తెలగంజి సోమేశ్వరరావు, పి మాలతి, కే. సుశీల, ఎం ప్రేమ్ కుమార్, జంపరంగి వెంకట్ మజ్జి అద్దు కొర్ర రఘురాం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధన్వంతరి ఛైర్మన్ కమలాకర్ శర్మను అరెస్టు చేసిన పోలిసులు

అధిక వడ్డీ ఆశ జూపి రూ.514 కోట్ల డిపాజిట్లు సేకరణ

హైదరాబాద్: అధిక వడ్డీ ఆశ జూపి ధన్వంతరి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిర్వాహకులు భారీ మోసానికి పాల్పడ్డారు. ఈ ఫౌండేషన్ ఛైర్మన్ కమలాకర్ శర్మ బాధితుల నుంచి రూ.కోట్లలో వసూలు చేశారు. పెట్టుబడులు పెట్టిన కొందరికి ఫ్లాట్లను ఇస్తామని చెప్పి మోసం చేశారు. దాదాపు 4 వేల మంది బాధితులు ఇలా మోసపోయినట్లు పోలీసులు గుర్తించారు. బాధితులంతా ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం గమనార్హం.

తాము మోసపోయామని తెలుసుకున్న బాధితులు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి ఛైర్మన్ కమలాకర్ శర్మను అరెస్ట్ చేశారు. ధన్వంతరి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ రూ.514 కోట్లు డిపాజిట్లు సేకరించినట్లు పోలీసులు వెల్లడించారు. ఫౌండేషన్ పేరు మీద ఉన్న ఆస్తులను జప్తు చేశామని పేర్కొన్నారు. అనంతరం దాదాపు 200 మంది బాధితులతో సీసీఎస్ డీసీపీ శ్వేతారెడ్డి సమావేశం నిర్వహించారు. సీజ్ చేసిన ఆస్తులను విక్రయించి నగదు డిపాజిట్లు చెల్లించే ఏర్పాట్లు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన జగన్, షర్మిల

ఇడుపులపాయ: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా వైకాపా అధ్యక్షుడు జగన్ పులివెందుల నుంచి ఇడుపులపాయకు చేరుకున్నారు. వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. తల్లి విజయమ్మ, సతీమణి భారతి ఆయన వెంట ఉన్నారు. వైకాపా మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. ఈ క్రమంలో కుమారుడు జగన్‌ను ఆలింగనం చేసుకొని విజయమ్మ కంటతడి పెట్టారు. వైకాపా అధికారం కోల్పోయిన తర్వాత తొలిసారి జగన్, విజయమ్మ కలుసుకున్నారు.

ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నివాళి అర్పించారు. తల్లి విజయమ్మ, భర్త అనిల్ కుమార్, కుమారుడు, కోడలు, కుమార్తెతో కలిసి అక్కడికి వెళ్లారు. జగన్ వెళ్లిన అరగంట తర్వాత ఆమె వైఎస్ఆర్ ఘాట్‌కు వచ్చారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ రామేశ్వర ప్రత్యేక యాత్ర

తేది : 20-09-2024 శుక్రవారం రాత్రి గం॥ 10-00 లకు రవీంద్రనగర్ బస్‌స్టాప్ నుండి బస్సు బయలుదేరును

12 రోజులు దర్శించు క్షేత్రములు : 22

1. ద్వారపూడి 2. విజయవాడ 3. బ్రహ్మంగారి మఠం 4. శ్రీశైలం 5. మహానంది 6. కాణిపాకం 7. శ్రీపురం (గోల్డెన్ టెంపుల్) 8. అరుణాచలం 9. శ్రీరంగం 10. కన్యాకుమారి 11. మధురై 12. రామేశ్వరం 13. తంజావూరు 14. కుంభకోణం 15. చిదంబరం 16. విష్ణుకంచి 17. శివకంచి 18. తిరుపతి 19. శ్రీకాళహస్తి 20. ద్వారక తిరుమల 21. అన్నవరం 22. సింహాచలం

టిక్కెట్ వేల ఒక్కరికి : రూ॥ 9500/-

(ఉదయం టీ, మధ్యాహ్న భోజనం, రాత్రి టిఫిన్‌తో కలిపి)

ఆర్గనైజర్ : పంతుల వెంకటరమణ శాస్త్రి, శ్రీ షిర్డిసాయి మందిరం, ఆదర్శనగర్.

సెల్ : 9347832461, మోహన్‌రావు : 8374485866

మీ యొక్క ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇవ్వవలెను

గమనిక : యాత్రకు వచ్చు ప్రయాణికులు ముందుగా ఆడ్వాన్సు చెల్లించి మీ యొక్క సీటు రిజర్వ్ చేయించుకోవలెను మరియు యాత్రలో ఉండేటప్పుడు బస్సు వెళ్లని ప్రదేశములలో ప్రవేశ్ వాహనములు భర్యలను మరియు దేవాలయము భర్యలు యాత్రకులే భరించవలెను మరియు యాజమాన్యం చెప్పిన సమయంలో యాత్రీకులు దైవ దర్శనం చేసుకొని రావలెను, విలువైన వస్తువులు వేసుకొని రారాదు. మీకు కావల్సిన మందులు మీ దగ్గర ఉంచుకోవలయును. లగేజి తక్కువగా పట్టుకొని బయలుదేరవలెను.

యాత్ర పూర్తయిన తరువాత డ్రైవర్ మామూలు ప్రతి ఒక్కరూ రూ॥ 300/- లు మరియు వంటవానికి రూ॥ 200/- లు ఇవ్వవలెను

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.